
RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

| | | | | | |
|---|---|---|---|---|---|
| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 96 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | బుధవారం, అక్టోబర్, 1, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 96 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Wednesday, October,1, 2025 | PAGES : 8 RS : 4 /- |

## డిసెంబర్ లో భారత్ కు పుతిన్

న్యూఢిల్లీ,: అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల ఒత్తిడి లోనూ తమ నుంచి భారత్ చమురు కొనుగోళ్లు కొనసాగించడాన్ని రష్యా సమర్ధించింది. ఈ విషయంలో భారత్ ఆత్మాభిమానాన్ని ప్రశంసించిన రష్యా.. ఇరు దేశాల మధ్య సుదీర్ఘకాలంగా సాగుతోన్న భాగస్వామ్యానికి ఎటువంటి ముప్పులేదని తేల్చిచెప్పింది. ఈ మేరకు న్యూయార్క్‌లో జరుగుతోన్న ఐక్యరాజ్య సమితి సాధారణ సభ సమావేశానికి హాజరైన రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ భారతీయ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత ఇంధనఎంపికలపై విదేశాంగ మంత్రిఎస్ జైశంకర్ చేసిన వ్యాఖ్యలకు లావ్రోవ్ మద్దతు తెలిపారుఅంతకు ముందు ఐరాస వేదికపై భారత గ్లోబల్ విజన్ 'ఆత్మనిర్భరత, ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం' అని జైశంకర్ వివరించారు.



## గాజా శాంతికి ట్రంప్ ప్లాన్
## స్వాగతించిన ప్రధాని మోదీ

- గాజా యుద్ధం ముగింపునకు ట్రంప్ 20 సూత్రాల ప్లాన్
- ట్రంప్ చొరవను స్వాగతించిన ప్రధాని మోదీ
- హమాస్ ఒప్పుకుంటే 72 గంటల్లో బందీల విడుదల
- తిరస్కరిస్తే ఇజ్రాయెల్‌కు పూర్తి స్వేచ్ఛ ఇస్తామని ట్రంప్ హెచ్చరిక
- గాజాలో తాత్కాలిక ప్రభుత్వం, అంతర్జాతీయ పర్యవేక్షణ
- ట్రంప్ ప్లాన్‌కు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మద్దతు

ఢిల్లీ,: గాజాలో ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన శాంతి ప్రణాళికను భారత ప్రధా ని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ప్రతిపా దన పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రజలకు దీర్ఘకాలి క శాంతి, భద్రతను అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పశ్చిమాసియా ప్రాంతంలో సుస్థిరతకు ఈ ప్లాన్ దోహదప డుతుందని పేర్కొన్నారు. మంగళవారం వైట్‌హౌస్‌లో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో భేటీ అయిన అనంతరం ట్రంప్ ఈ 20 సూత్రాల శాంతి ప్రణాళికను అధికారికంగా వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిం చారు. "గాజా వివాదాన్ని ముగించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సమగ్ర ప్రణాళికను మేం స్వాగతిస్తున్నాం. ఇది పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రజలతో పాటు పశ్చిమాసియా ప్రాంతానికి దీర్ఘకాలిక శాంతి, భద్రత, అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది" అని ఆయన తన పోస్టులో తెలిపారు. ట్రంప్ చొరవకు అందరూ మద్దతివ్వాలని ఆయన కోరారు. హమాస్‌కు ట్రంప్, నెతన్యాహు హెచ్చరిక: ఈ ప్రణాళికను హమాస్ అంగీకరిస్తే యుద్ధం ముగిసి, బందీలు విడుదలవుతారని ట్రంప్ తెలిపారు. "హమాస్ ఈ ఒప్పందాన్ని చేసుకోవాలని కోరుకుంటున్నట్టు నాకు సమాచారం ఉంది" అని ఆయన అన్నారు.



## హింసను ప్రేరేపించే, భయపెట్టే రాజకీయాల్ని ఆపండి
### కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ : లడఖ్ ప్రజలతో చర్చలు జరపాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ మంగళవారం కేంద్రాన్ని కోరారు. ఈ సందర్భంగా హింసను ప్రేరేపించే, భయపెట్టే రాజకీ యాలను ఆపమని కేంద్రాన్ని రాహుల్ కోరారు. లడఖ్‌లో ఇటీవల జరిగిన హింసాత్మక ఘటనల్లో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై నిష్పక్షపాత న్యాయవిచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎక్స్‌లో పోస్టు చేశారు. మరణించిన వారిలో సైనికుల కుటుంబానికి చెందిన వారు కూడా ఉన్నారని రాహుల్ ఎత్తిచూపారు. 'తండ్రి సైనికుడు. కొడుకు కూడా సైనికుడే.



## హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి
### - సర్కార్‌పై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట,సెప్టెంబర్30,తెలంగాణ దిశ:** తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి.



## డిజిపిగా జితేందర్ పదవీవిరమణ
### ఘనంగా వీడ్కోలు పలికిన పోలీస్ అధికారులు
### తెలంగాణ పోలీసింగ్ అత్యంత నైపుణ్యం కలిగిందని వ్యాఖ్య ...

హైదరాబాద్,సెప్టెంబర్30,తెలంగాణ దిశ: సాంకేతికతను ఉపయోగించడం, పోలీసులను సమన్వయంగా ఉపయోగించడం ద్వారా తెలంగాణ పోలీసులు అత్యుత్తమంగా పని చేస్తారని పదవీ విరమణ చేసిన డిజిపి జితేంద్ర తెలిపారు. నేషనల్, రాష్ట్ర స్థాయిలలో జరిగిన విపత్తుల నిర్వహణలో ఆయా బృందాల సహకారం ద్వారా ప్రజలను రక్షించడంలో విజయాలు సాధించామని ఆయన గుర్తుచేశారు. అలాగే కొత్త డిప్యూటీ పోలీస్ జనరల్ శివధర్ రెడ్డిని పరిచయం చేస్తూ.. అతని అనుభవం, ఉగ్రవాద, ఇంటెలిజెన్స్, అర్బన్ పోలీసింగ్‌లో నైపుణ్యం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ సర్వీస్‌లో 33 సంవత్సరాల ఉన్నతమైన సేవల తర్వాత రాష్ట్ర డిజిపి జితేంద్ర పదవీ విరమణ చేశారు.



## సినీ ప్రముఖులతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల కీలక భేటీ..
### 'ఐబొమ్మ'కు షాక్!

- పైరసీ ముఠాల వెనుక బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకుల హస్తం
- భవిష్యత్తులో బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయబోమని హీరోల నిర్ణయం
- రిలీజ్‌కు ముందే సర్వర్ల నుంచి హెచ్‌డీ ప్రింట్ల చోరీ
- సైబర్ భద్రతను పెంచుతామని డిజిటల్ సంస్థల హామీ
- భేటీకి హాజరైన చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, దిల్ రాజు
- త్వరలోనే ఐబొమ్మ నిర్వాహకులను పట్టుకుంటామన్న పోలీసులు

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలుగు సినిమా పరిశ్రమను దశాబ్దాలుగా పట్టిపీ డిస్తున్న పైరసీ భూతం వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరో తెలిసి సినీ ప్రముఖులు నివ్వెరపోయారు. తాము ప్రచారం చేస్తున్న బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులే పైరసీ ముఠాలకు నిధులు సమకూ రుస్తున్నారనే చేదు నిజం వారిని తీవ్రమైన షాక్‌కు గురి చేసింది. ఈ విషయం తెలియడంతో, భవిష్యత్తు లో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన ఎలాంటి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనకూడదని టాలీవుడ్ ఏకగ్రీవంగా నిర్ణయించుకుంది. ఇటీవల భారీ పైరసీ ముఠాలను అరెస్ట్ చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు, ఈ కేసుకు సం బంధించిన పూర్తి వివరాలను తెలి యజేసేందుకు మంగళవారం నగ రంలో సినీ పరిశ్రమ పెద్దలతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అగ్ర హీరోలు చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, నాగచైతన్యతో పాటు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, పలువురు దర్శకులు, డిజిటల్ మీడియా కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.



## హైదరాబాద్ కు కొత్త పోలీస్ బాస్..
## బాధ్యతలు స్వీకరించిన వీసీ సజ్జనార్

- నాలుగేళ్లుగా ఆర్టీసీ ఎండీగా పనిచేసిన సజ్జనార్
- హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా బదిలీ అయిన సీవీ ఆనంద్
- ఆనంద్ నుంచి అధికారికంగా బాధ్యతలు అందుకున్న సజ్జనార్

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఇప్పటివరకు సీపీగా ఉన్న సీవీ ఆనంద్ నుంచి ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. గత నాలుగేళ్లుగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సజ్జనార్, సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ పోలీస్ శాఖలో కీలక బాధ్యతలు చేపట్టారు. మూడు రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతస్థాయి ఐపీఎస్ అధికారుల బదిలీలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ బదిలీల్లో భాగంగా సజ్జనార్‌ను హైదరాబాద్ సీపీగా నియమించారు. ఇంతకాలం నగర కమిషనర్‌గా సేవలందించిన సీవీ ఆనంద్‌ను ప్రభుత్వం హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయన తన బాధ్యతలను సజ్జనార్‌కు అప్పగించారు. ఈ కార్యక్రమానికి పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# బతుకమ్మ పండుగ మహిళల గౌరవం, ఐక్యత, సాంస్కృతిక వైభవానికి ప్రతీక

## - మహిళా కాంగ్రెస్ దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షురాలు జూపల్లి శోభారాణి







**దమ్మాయిగూడ, సెప్టెంబర్ 30, (తెలంగాణ దిశ)** :బతుకమ్మ పండుగ మహిళల గౌరవం, ఐక్యత, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని మహిళా కాంగ్రెస్ దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షురాలు జూపల్లి శోభారాణి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రమణ నగర్ కాలనీలో జూపల్లి శోభారాణి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబమే కాక, మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. స్త్రీ శక్తిని, పోషణను, గౌరవాన్ని కీర్తించే వేడుక ఇదని ఆమె తెలిపారు. గౌరమ్మను పూజిస్తూ కుటుంబ సభ్యులందరికీ క్షేమం కలగాలని, ఆపదలు దరిచేరకూడదని కోరుకుంటారని ఆమె గుర్తు చేశారు. పూలనే దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ, తెలంగాణ ఆత్మగౌరవానికి, ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిందని ఆమె అన్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై, ఉత్సవాల ముగింపు రోజైన 'సద్దుల బతుకమ్మ' దాకా తొమ్మిది రోజుల పాటు ఆడ బిడ్డలంతా ఆటా పాటలతో కోలాట చప్పట్లతో కలిసికట్టుగా జరుపుకునే బతుకమ్మ సంబరాలతో తెలంగాణ వ్యాప్తంగా ప్రత్యేక పండుగ శోభ సంతరించుకుంటుందని శోభారాణి అన్నారు. ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వ వ్యాప్తంగా చాటుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



బాచుపల్లి కౌసల్య కాలనీ లో బతుకమ్మ వేడుకలను మంగళవారం దినంగా నిర్వహించారు. ఉమెన్ నెట్ వర్క్ అధ్యక్షురాలు మల్యాల రమణి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

## - మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి






**ఏఎస్ రావునగర్, సెప్టెంబర్ 30, (తెలంగాణ దిశ)** :తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి అన్నారు. కమలానగర్ లో పావని రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూబతుకమ్మ పండుగ మహిళల గౌరవం, ఐక్యత, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబమే కాక, మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. స్త్రీ శక్తిని, పోషణను, గౌరవాన్ని కీర్తించే వేడుక ఇదని ఆమె తెలిపారు. గౌరమ్మను పూజిస్తూ కుటుంబ సభ్యులందరికీ క్షేమం కలగాలని, ఆపదలు దరిచేరకూడదని కోరుకుంటారని ఆమె గుర్తు చేశారు. పూలనే దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ, తెలంగాణ ఆత్మ గౌరవానికి, ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిందని ఆమె అన్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై, ఉత్సవాల ముగింపు రోజైన 'సద్దుల బతుకమ్మ' దాకా తొమ్మిది రోజుల పాటు ఆడ బిడ్డలంతా ఆటా పాటలతో కోలాట చప్పట్లతో కలిసికట్టుగా జరుపుకునే బతుకమ్మ సంబరాలతో తెలంగాణ వ్యాప్తంగా ప్రత్యేక పండుగ శోభ సంతరించుకుంటుందని పావనిరెడ్డి అన్నారు. ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వ వ్యాప్తంగా చాటుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

# పిఎస్ రావునగర్ లేక్ వ్యూలో కన్నుల పండువగా దుర్గామాత ఉత్సవాలు

## - దుర్గామాత అలంకరణలో ఆకట్టుకున్న చిన్నారి శ్రీశాన్వి





**దమ్మాయిగూడ, సెప్టెంబర్ 30, (తెలంగాణ దిశ)** :దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోనిపిఎస్ రావునగర్ లేక్ వ్యూ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. దుర్గామాత ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి మంగళవారం శ్రీ దుర్గాదేవిగా అలంకారంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా యువతి యువకులు భవానీ మాలలు ధరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం చిన్నారి శ్రీశాన్వి దుర్గామాత అలంకరణతో ఆకట్టుకున్నారు. అమ్మవారిని బుధవారం శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా, గురువారం శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారిని పూజిస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రతి రోజు ప్రత్యేక వస్త్రాలతో పాటు అమ్మవారికి ప్రత్యేక నైవేధ్యాలు సమర్పిస్తామని అన్నారు. పూజా కార్యక్రమాలలో కమిటీ సభ్యులు శ్యాంసుందర్, రాణి, సందీప్ సింగ్, సుధా ఠాకూర్, శాంతిరెడ్డి, లక్ష్మి, పుష్పమ్మ, జ్యోతి సుమన్, గణేష్ కుమార్, భాగ్యలక్ష్మి, మీనాక్షి, గురు భావనీ వినయ్, నవీన్, శేఖర్, శ్రీకాంత్, సందీప్, చంటీ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై పాడుతున్న మురుగునీరు

## - మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30, (తెలంగాణ దిశ)** :నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ ప్లాట్ నెంబర్ లు 860, 872 ల వద్ద గత మూడు నెలలుగా డ్రైనేజీ మ్యాన్ హోల్స్ నుండి మురుగునీరు పొంగి పొర్లుతున్న మున్సిపల్ అధికారులలో చలనం కనిపించడం లేదని సిపిఎం మండల కార్యదర్శి బి. వెంకటరామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మురుగునీరు రహదారిలో ప్రతి రోజు ప్రవహిస్తున్న మున్సిపల్ అధికారులు తాత్కాలిక చర్యలు చేపట్టి అసలు సమస్యను పరిష్కరించడం లేదంటూ ఆయన ధ్వజమెత్తారు. ముఖ్యంగా ప్రగతి నగర్ నుండి మధుర నగర్ వెళ్లే 40 ఫీట్ల రోడ్డు నిరంతరం వందలాది వాహన దారులు ప్రయాణిస్తున్నారని అన్నారు. ఇలాంటి రహదారిలో తక్కువ కెపాసిటీ కలిగిన డ్రైనేజీ లైన్లు ఉన్న కారణంగా తరచూ మురుగునీరు రోడ్డుపైకి వస్తుందని అన్నారు. పాత డ్రైనేజీ లైన్ లను మార్చి ప్రస్తుత జనాభాకు తగినట్టుగా పెద్ద డ్రైనేజీ పైపులైను ఏర్పాటు చేయాలని అయిన డిమాండ్ చేశారు. మధుర నగర్ నుండి వచ్చే డ్రైనేజీ పైప్లైన్లు ప్రగతినగర్ పైప్ లైన్ లో కలిపినందున డ్రైనేజీ లోడ్ ఎక్కువై తరచూ నుండి మురుగునీరు బయటికి వస్తూ అ రహదారి పూర్తిగా చెడు వాసనతో దుర్గంధం వెదజల్లుతుందని ఆయన తెలిపారు. గత కొంతకాలంగా పొంగిపొర్లుతున్న డ్రైనేజీ లైన్లను తాత్కాలికంగా మున్సిపల్ సిబ్బంది క్లియర్ చేసిన గత రెండు రోజులుగా మళ్లీ సమస్య మొదటికే వచ్చిందని ఆయన వివరించారు. మురుగునీరు ప్రభావం వలన దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా లాంటి ప్రమాదకరమైన వ్యాధులు స్థానికులకు సంక్రమించే అవకాశం ఉన్నందున మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కల్పించుకొని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని ఆయన సూచించారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగ

## - కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 (తెలంగాణ దిశ)** :అసుర సంహారానికి పూనుకున్న అమ్మవారికి.. ముక్కోటి దేవతలు ఒక్కటిగా లోకోపకారం కోసం ఆయుధాలన్నీ అందించగాచెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగ జరుపుకుంటారని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లిలోని ఎంఐజి శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్ లతో కలసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దసరా పండుగను పురస్కరించుకుని వారి వాహనాలకు ఆయుధ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ వృత్తుల వారు తమకు జీవనోపాధిని అందించే పరికరాలను విజయ దశమి నాడు ఘనంగా పూజిస్తారని అన్నారు. ఆ సంప్రదాయం నేటికీ కొనసాగుతున్నదని కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, వృత్తి నిపుణులు తాము వాడే ఉపకరణాలను విశేషంగా ఆరాధిస్తారని అన్నారు. వృత్తిగతంగా, వ్యక్తిగతంగా, నిత్య జీవితంలో ఉపకరించే ఆయుధాల్ని పూజించి జీవన సమరంలో విజయాల్ని ప్రసాదించమని అమ్మను కోరుకుంటారని తెలిపారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా ఆయు రారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

# పీజేఆర్ స్టేడియంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30, (తెలంగాణ దిశ) :శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ సంబరాలు పిజేఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. మాదాపూర్ కార్పొరేటర్, పీసీసీ కార్యదర్శి వి. జగదీశ్వర్, హాఫీజ్ పేట్ కార్పొరేటర్ వి. పూజిత జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు ఆనందంతో జరుపుకునే పూల పండుగ అని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు మెట్టు సాయి కుమార్, సోషల్ మీడియా చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా దసరా పూజలు





**దమ్మాయిగూడ, సెప్టెంబర్ 30, (తెలంగాణ దిశ)** :దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. కార్యాలయంలో వాహన పూజ , కార్యాలయ శాంతి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వాటర్ ట్యాంకర్లు, జెసిబి, ట్రాక్టర్ల, ఆటోలు, జెట్టింగ్ మిషన్లను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పారిశుధ్య సిబ్బందికి బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆయుధ పూజ అంటే పనిముట్లకు పూజ మాత్రమే కాదని, మన కర్తవ్యానికి, సేవా భావానికి గౌరవమని అన్నారు. విజయదశమి సందర్భంగా ప్రతి ఒక్కొక్క ప్రతి ఒక్కరికి అన్ని పనుల్లో విజయం చేకూరాలని ఆకాంక్షించారు. మున్సిపల్ ప్రజలకు ఈ సందర్భంగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఈ ఎస్. బాలమురళి, మేనేజర్ ఎ. వెంకటేశం, సానిటరీ ఇన్ స్పెక్టర్ రాంరెడ్డి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయపవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ లకు సన్మానం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30, (తెలంగాణ దిశ)** :గత వారం లో జరిగిన వరల్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ ఓపెన్ డిస్టిక్ కాంపిటీషన్ లోతెలంగాణ స్థాయిలో ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ విభాగాలకు ఎంపికైన వారికి మంగళవారం బాచుపల్లి కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు సన్మానించారు. బాచుపల్లి లోని కౌసల్య కాలనీకి చెందిన వెంకట్ బాడీ ఫిట్ నెస్ జిమ్ మేనేజ్ మెంట్ ఓనర్ సిహెచ్ వెంకటేష్ బెంచ్ ప్రెస్, డెడ్ లిఫ్ట్ పోటీలలో 56 కేజీల కేటగిరిలో ప్రథమ స్థానాన్ని సంపాదించారు. ఆయన శిష్యురాలైన జంగా నాగ వనజా దేవి 75 కేజీల కేటగిరీలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. దీంతో వీరిద్దరూ తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్స్ డెడ్ లిఫ్ట్, బెంజ్ ప్రెస్ విభాగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బాచుపల్లి లోని కౌసల్య కాలనీలో నివసించే వీరు ఇరువురికి కౌసల్య కమిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొని జాతీయ స్థాయి విభాగాలకు ఎంపికైనందున ఆనందం వ్యక్తం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్ ను కలిసిన హెచ్ఎంటి ఎచ్ బి డైరెక్టర్స్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను మంగళవారం తన నివాసం వద్ద హెచ్ఎంటి హౌసింగ్ బిల్డింగ్ డైరెక్టర్స్ గా నూతనంగా ఎన్నికైన డైరెక్టర్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎచ్ఎంటి యూనియన్ ప్రెసిడెంట్ ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎచ్ బిఎస్ జనరల్ సెక్రెటరీ పందరి, వైస్ ప్రెసిడెంట్ టి వి సత్యనారాయణ, తులసీదాస్, శ్రీశైలం, కామేశ్వర స్వామి, వెంకన్న, హెచ్ఎంటి యూనియన్ లీడర్స్ అసోసియేషన్ జిఎస్ శ్రీనివాసరెడ్డి, శ్రీశైలం, కేశవ్, లక్ష్మణ్ జి, శ్రీహరి, శ్రీనివాస్ నాయక్, నరసింహ చారి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# సంపాదకీయం

## చాణుక్య వ్యూహం...

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 50% టారిఫ్‌లు విధించాడు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిషేధించాలని ఒత్తిడి చేయడం ద్వారా భారత్‌ను శత్రు దేశంగా చూస్తున్నారనే సంకేతాలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో భారత్ తన సంప్రదాయ బహుముఖ విదేశాంగ విధానాన్ని ఉపయోగిస్తూ, రష్యా, చైనాలతో సంబంధాలను బలోపేతం చేస్తోంది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ రష్యా పర్యటన, ఆగస్టు 31న ప్రధాని నరేంద్ర మోదీ చైనా సందర్శన, కేంద్ర మంత్రులు జైశంకర్, రాజ్‌నాథ్ సింగ్‌ల ఇటీవలి చైనా పర్యటనలు ఈ వ్యూహాత్మక దృక్పథాన్ని సూచిస్తున్నాయి. పంచతంత్ర నీతి ప్రకారం భారత్ అమెరికా శత్రుదేశాలను ఏకం చేస్తోంది.ట్రంప్ భారత్‌పై 50% టారిఫ్‌లు విధించడం, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపాలని ఒత్తిడి చేయడం ద్వారా భారత్?అమెరికా సంబంధాలు గణనీయమైన సవాలును ఎదుర్కొంటున్నాయి. భారత్ రష్యా చమురు కొనుగోళ్లు ఉక్రెయిన్ యుద్ధానికి ఆర్థిక సహాయం చేస్తున్నాయని ట్రంప్ ఆరోపించారు. అయితే, భారత్ ఈ ఆరోపణలను "అన్యాయమైనవి, అసమంజసమైనవి" అని తిరస్కరించింది, రష్యా చమురు కొనుగోళ్లు అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధం కాదని, ఇది జాతీయ ఇంధన భద్రతకు కీలకమని స్పష్టం చేసింది. 2024లో భారత్?అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం 190 బిలియన్ల కాగా, ఈ టారిఫ్‌లు 64 బిలియన్ల ఎగుమతులను ప్రభావితం చేయవచ్చని అంచనాఇదిలా ఉంటే ట్రంప్ బ్రిక్స్ దేశాలను (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా) "యాంటీ?అమెరికన్" బ్లాక్‌గా భావిస్తున్నారు, ఇది డాలర్ ఆధిపత్యాన్ని సవాలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిక్స్ సభ్య దేశాలపై అదనంగా 10% టారిఫ్‌లు విధించాలనే ట్రంప్ బెదిరింపు, భారత్‌ను రష్యా, చైనాలతో మరింత చేరువ చేసే అవకాశం ఉంది. ఈ ఒత్తిడి భారత్‌ను తన బహుముఖ విదేశాంగ విధానాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రేరేపిస్తోంది.భారత్?రష్యా సంబంధాలు "సమయ పరీక్షిత, విశ్వసనీయ" భాగస్వామ్యంగా కొనసాగుతున్నాయి. 2023?24 ఆర్థిక సంవత్సరంలో ద్వైపాక్షిక వాణిజ్యం 65.7 బిలియన్ డాలర్లకు చేరింది, ఇందులో రష్యా నుంచి 61.44 బిలియన్ డాలర్ల దిగుమతులు (ప్రధానంగా చమురు) ఉన్నాయి. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ రష్యా పర్యటన, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది చివరలో భారత్ సందర్శనకు సన్నాహాలు చేస్తున్నాయి. ఈ సందర్శనలో ట్రంప్ టారిఫ్‌లు, రష్యా?ఇండియా?చైనా (ఆర్ఐసీ) త్రికోణ సహకారం ప్రధాన అంశాలుగా ఉంటాయని భావిస్తున్నారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగించడం ద్వారా జాతీయ ఇంధన భద్రతను కాపాడుకుంటోంది, ఇది ట్రంప్ ఒత్తిడిని ఎదుర్కొనే వ్యూహంగా కనిపిస్తోంది.2020 గల్వాన్ ఘర్షణ తర్వాత భారత్?చైనా సంబంధాలు ఒడిదొడుకులను ఎదుర్కొన్నప్పటికీ, ఇటీవలి కాలంలో సాధారణీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. 2024 అక్టోబర్‌లో కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ సమావేశమై, సరిహద్దు సమస్యలపై చర్చించేందుకు ప్రత్యేక ప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఆగస్టు 31న మోదీ చైనాలోని టియాంజిన్‌లో జరిగే షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీవో) సదస్సుకు హాజరవుతారు, ఇది ఏడేళ్లలో ఆయన తొలి చైనా సందర్శన. ఈ సందర్శనలో ట్రంప్ టారిఫ్‌లు, ద్వైపాక్షిక వాణిజ్యం, సరిహద్దు సమస్యలు ప్రధాన అంశాలుగా ఉంటాయి. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఆగస్టు 18న భారత్ సందర్శనలో ధోవల్‌తో సరిహద్దు సమస్యలపై చర్చిస్తారని తెలుస్తోంది.బ్రిక్స్ దేశాలు (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా) గ్లోబల్ సౌత్ దేశాలకు ప్రత్యామ్నాయ ఆర్థిక, రాజకీయ వేదికగా ఉద్భవించాయి. ట్రంప్ బ్రిక్స్‌ను యాంటీ?అమెరికన్ బ్లాక్‌గా ఆరోపిస్తున్నప్పటికీ, భారత్ ఈ సమూహంలో తన పాత్రను బలోపేతం చేస్తోంది. బ్రిక్స్ దేశాలు డాలర్ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయ కరెన్సీలపై చర్చిస్తున్నాయనే ట్రంప్ ఆందోళన, భారత్‌ను ఈ సమూహంలో మరింత చురుకుగా పాల్గొనేలా ప్రేరేపిస్తోంది. అయితే, భారత్ బ్రిక్స్ కరెన్సీ ఆలోచనను ప్రత్యక్షంగా సమర్థించలేదు, దాని బహుముఖ విధానాన్ని కొనసాగిస్తోంది.రష్యా?ఇండియా?చైనా (ఆర్ఐసీ) త్రికోణం 1990లలో స్థాపించబడినప్పటికీ, ఇటీవలి ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో దీని పునరుజ్జీవనం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ మూడు దేశాలు అమెరికా ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి, ఇది వాటిని ఒకదానికొకటి చేరువ చేస్తోంది. మోదీ, పుతిన్, జిన్‌పింగ్ సమావేశం ఎస్‌సీవో సదస్సులో జరిగితే, అమెరికా దూకుడు విధానాలకు చెక్ పెట్టే వ్యూహాత్మక సహకారం ఏర్పడవచ్చు. ఈ త్రికోణం భారత్‌కు రష్యా, చైనాలతో వాణిజ్య, భద్రతా సహకారాన్ని బలోపేతం చేసే అవకాశాన్ని ఇస్తుంది, అదే సమయంలో అమెరికాతో సంబంధాలను సమతుల్యం చేస్తుంది.భారత్ తన "నాన్?అలైన్‌మెంట్" విధానాన్ని కొనసాగిస్తూ, అమెరికా, రష్యా, చైనాలతో సంబంధాలను సమతుల్యం చేస్తోంది. ట్రంప్ ఒత్తిడి ఉన్నప్పటికీ, భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపలేదు, ఇది జాతీయ ఆర్థిక, ఇంధన భద్రతకు కీలకమని పేర్కొంది. ప్రధాని మోదీ రైతులు, చేపల వేటగాళ్లు, డైరీ రైతుల ప్రయోజనాలను రాజీ పడనని స్పష్టం చేశారు, ఇది అమెరికాతో వాణిజ్య ఒప్పందంలో వ్యవసాయ రంగంపై ఒత్తిడిని తిరస్కరించే సంకేతం. ఈ విధానం భారత్ యొక్క స్వాతంత్ర్య దృక్పథాన్ని, జాతీయ ప్రయోజనాలను ప్రతిబింబిస్తుంది.ట్రంప్ టారిఫ్‌లు, భారత్ రష్యా చైనా సహకారం అమెరికాను ఆందోళనకు గురిచేస్తోంది. భారత్ యొక్క ఎస్‌సీవో, బ్రిక్స్ సదస్సులలో చురుకైన పాత్ర, ఎస్‌సీవో త్రికోణం యొక్క పునరుజ్జీవనం అమెరికా యొక్క ఏకపక్ష విధానా లకు సవాలుగా మారవచ్చు. మాజీ యూఎస్ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ జాన్ బోల్టన్ హెచ్చరించినట్లు, ట్రంప్ టారిఫ్‌లు భారత్‌ను రష్యా, చైనాలతో మరింత చేరువ చేయవచ్చు,

# వైభవంగా నాగార్జున నగర్ కాలనీలో బతుకమ్మ వేడుకలు







**కుషాయిగూడ, సెప్టెంబర్ 30, (తెలంగాణ దిశ)** :తెలంగాణ ఆడపడుచుల సంబరంగా నిర్వహించే బతుకమ్మ వేడుకలను నాగార్జున నగర్ కాలనీ పార్కులో సోమవారం అత్యంత శోభాయమానంగా, వైభవంగా నిర్వహించారు. చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు సందడి, కోలాహలాలతో సాగింది. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ సంప్రదాయ వస్త్ర ధారణతో, బతుకమ్మలను అందంగా అలంకరించి ఉత్సవ ప్రాంగణానికి తీసుకు వచ్చారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ పాటలకు అనుగుణంగా ఆటలు ఆడుతూ వేడుకలను ఉత్సాహంగా మార్చారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు యావపురం రవి మాట్లాడుతూఈ సంవత్సరం బతుకమ్మ పండుగను ఎంతో వైభవంగా జరుపుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఇది మన సంస్కృతిని భవిష్యత్తు తరానికి పరిచయం చేసే విధంగా ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంసాని సీతారాం రెడ్డి, బొల్లంపల్లి శ్రీకాంత్ రెడ్డి, మచ్చ మహేందర్ గౌడ్, సయ్యద్ సాధిక్, నాగరాజు గౌడ్, సాయి వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ శ్రీ దుర్గా మాత ఆలయంలో ప్రత్యేక పూజలు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30, (తెలంగాణ దిశ)** :నిజాంపేట్ లో శ్రీ దుర్గా మాత అమ్మ వారి తొమ్మిదవ రోజు మంగళవారం హోమం నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పూజాలు చేశారు. ఆలయ ధర్మకర్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అమ్మవారి హోమం కార్యక్రమాన్ని సంప్రదాయ పద్ధతుల్లో, భక్తిశ్రద్ధలతో గ్రామ పెద్దలతో కలిసి పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ దుర్గా మాత దేవి అమ్మవారిని దర్శించుకుంటే సర్వ శత్రు భయ నివారణ, దృష్ట దోష నివారణ కలుగుతాయని అన్నారు. అదే విధంగా భక్తులకు అన్నింట విజయం లభిస్తుందని అన్నారు. మంగళవారం జరిగిన అమ్మవారికి ప్రత్యేక పూజల లో నిజాంపేట గ్రామ పెద్దలు కొలన్ నరసింహారెడ్డి, సతీమణి పద్మమ్మ, కొలనుభద్రారెడ్డి, కొలను మహిపాల్ రెడ్డి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, ఆదిరెడ్డి, రామనాయుడు, కృష్ణ తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# బహదూర్ పల్లిలో ఘనంగా శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్ పల్లి దుర్గమాత ఆలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో, ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఆనందంతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, బండ నర్సింహా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేణు కుమార్, కుమార్ యాదవ్, సాధు యాదవ్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్య ఆశ్రమంలో చెలసాని సత్యనారాయణ మృతి

### - అంత్యక్రియలు నిర్వహించిన శ్రేయోభిలాషులు

**బోడుప్పల్, సెప్టెంబర్ 30, (తెలంగాణ దిశ)** :ఆదర్శ వెల్ఫేర్, ఎడ్యుకేషనల్ సొసైటీ వృద్ధావ్య ఆశ్రమంలో చెలసాని సత్యనారాయణ(68) అనే పాల్వంచ వాస్తవ్యుడు మంగళవారం పరమపదించారు. ఉద్యోగ రీత్యా హైదరాబాద్ నగరానికి 30 సంవత్సరాల క్రితం వచ్చారు. బోడుప్పల్ లో నివాసం ఉండేవాడు. అతనికి అమ్మ నాన్న, భార్య పిల్లలు ఎవరు లేరు. అన్నదమ్ములు, వదినలు, వాళ్ళ పిల్లలు ఉన్నప్పటికీ ఎవరు ఆదరించే పరిస్థితి లేదు. అలాంటి పరిస్థితిలో అతనికి మిత్రులు, శ్రేయోభిలాషులు కుందూరు విద్యాసాగర్ రెడ్డి, నాలగిరి రాజులు కొన్ని రోజులుగా చేరదీసి ఆరోగ్య సమస్యలను పరిష్కరించి అన్ని రకాలుగా మంచి చెడులు చూస్తున్నారు. ఆ తర్వాత దయాబెటిస్ సమస్యలతో గత ఐదు సంవత్సరాల నుండి బాధపడుతున్నారు. అప్పటికి మృతుడి బంధువులకు సమాచారం అందించినా ఎవరు కూడా రాలేదు. అలాంటి క్లిష్ట పరిస్థితులలో విద్యాసాగర్ రెడ్డి సహకారంతో రాజు సేవలు చేసారు. ఆ తర్వాత వృద్ధాప్య ఆశ్రమం సహకారంతో కొంత కాలంగా ఆయన యోగక్షేమాలు చూసారు. ఎవరు లేని అతనికి కుందూరు విద్యాసాగర్ రెడ్డి, వృద్యాప్య ఆశ్రమ నిర్వాహకులు, మిత్రుల సమక్షంలో అంతిమ కార్యక్రమాలను నిర్వహించారు.



# చదువులలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు సహకారం అందిస్తా

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కుషాయిగూడ, సెప్టెంబర్ 30, (తెలంగాణ దిశ)** :ఉన్నత చదువులలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు అండగా ఉంటూ వారి కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గ్రూప్ 2 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి తెలంగాణ సచివాలయంలో ఏఎస్ఓ లా ఆఫీసర్ గా ఎంపికైన ఎంపల్లి క్రాంతి రణ దేవ్ ను లక్ష్మారెడ్డి మంగళవారం శివ సాయి నగర్ లోని వారి నివాసంలో శాలువా కప్పి అభినందించారు.

# సమాధులపైనే చెత్త పడేస్తున్నారు..

బెల్లంపల్లి, : శ్మశాన వాటికలు, డంపు యార్డులుగా మారిన దృష్టాంతం ఎక్కడా కనిపించదూ. స్మశాన వాటికలో ఎక్కడైనా సమాధులే ఉంటాయి. కానీ బెల్లంపల్లిలో మాత్రం శ్మశాన వాటికలో సమాధులతో పాటుగా చెత్తకుప్పలూ ఉండడంరాష్ట్రంలో ఏమున్సిపాలిటీలో ఎరుగం. ఈ విచిత్ర పరిస్థితి బెల్లంపల్లి బల్దియాలో మాత్రమే తాండవి స్తోంది. మంచిర్యాల జిల్లా రెండవశ్రేణి గ్రేడ్ బెల్లంపల్లి మున్సిపాలిటీకి డంపుయార్డు కష్టాలు వీడటంలేదు. డంపుయార్డు సౌకర్యంలేక ఎక్కడబ డితే అక్కడ చెత్తను పడేస్తున్నారు. ఈ పని చేసేది ప్రజలు కాదు... అధికారుల ఆదేశం మేరకు సాక్షాత్తు మున్సిపల్ పారిశుద్ధ సిబ్బంది చేయడం గమ నార్హం. ఇలా పారిశు ధ్య సిబ్బంది వ్యవహరిం చడానికి ప్రధాన కారణం డంపుయార్డు లేకపోవడమే.కాగామున్సిపల్ అధికారు ల్లో చిత్తశుద్ధి లోపించడమే ఇందుకు ప్రధాన కారణం అన్న విమర్శలు వారిపై ఉన్నాయి. పారిశ్రామిక ప్రాంతమైన బెల్లంపల్లి మున్సిపాలిటీలో డంపు యార్డు లేకపోవడం మరీ విడ్డూరంగా ఉ ందని పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో 34 వార్డులు ఉ న్నాయి. కాగా వార్డుల రీత్యా మున్సిపాలిటీ గరిష్ట స్థాయిని సూచిస్తోంది.డంప్ యార్డుపై పురపాలక మండలకి ఏమాత్రం పట్టింపు కనిపించడం లేదన్న విమర్శలు సర్వత్రావ్యక్తం మవుతున్నాయి. పట్టణంలోని 34 వార్డుల్లోనూ సేకరించిన చెత్తను ఎక్కడ డంపు చేయాలో అర్థం కాని పరిస్థితిలో పారిశు ద్ధ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. నిత్యం విధి నిర్వహణలో పారిశు ధ్య కార్మికులు చెత్తను ఎక్కడ వేయాలో అర్థం కాని ఆగమ్యగోచారంలో పనిచేస్తున్నా రు.చేసేదేమిలేక ప్రతినిత్యం చెత్తను పట్టణ శివారులో డంపు చేసి కార్మికులు ఊపిరి పీల్చుకునే పరిస్థితిలో ఉన్నారు. సేకరించిన చెత్తను పడేయడానికి కార్మికులు అష్ట కష్టాలు పడుతున్నారు.డంపు యార్డు సౌలభ్యం కొరవడి చెత్తను శ్మశాన వాటికల్లో పడేస్తున్నారు. కుప్పలు తెప్పలుగా చెత్తకుప్పలతో శ్మశాన వాటికలు కనుమరుగవుతున్నాయి. సమాధుల మీదనే చెత్తను పడేస్తున్నారు. ఇంక్లైన్ బస్తీ, కన్నాలబస్తీ, మార్కెట్ యార్డ్ వెనుకాల శ్మశాన వాటికలను ఇప్పటికే చెత్తతో నింపేశారు.పట్టణంలో ఇప్పటి వరకు అన్ని స్మశాన వాటికలు చెత్త కుప్పలతో నిండిపోయాయి. ఇక మిగిలింది గోల్ బంగ్లా శ్మశాన వాటికను అధికారులు గుత్త పట్టారు. పట్టణంలో సేకరించిన యావత్తు చెత్తను ట్రాలీలతో ఈ శ్మశాన వాటికలోనే డంపింగ్ చేస్తున్నారు. చెత్త కుప్ప లు పేరుకొని వర్షానికి తడిసి తీవ్ర దుర్గంధాన్ని వెదజల్లుతున్నది. గురజాలకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే చెత్తను డంపు చేసిన చెత్త కుప్పలు పేరుకుపోయి ఉన్నాయి.రహదారి గుండా ప్రజలు దుర్వాసనను తట్టుకోలేక ముక్కు మూసుకొని వెళ్లే పరిస్థితి నెలకొంది.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

### - పీఏసీ ఛైర్మన్ అరికపూడి గాంధీ



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 (తెలంగాణ దిశ): బతుకమ్మ.... బతుకునిచ్చే పండుగ ఆడపడు చుల అపురూప పండుగ... ప్రపంచంలో దేవున్ని పూలతో పూజిస్తే ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఆ పువ్వులను దేవతగా పూజించే అతి గొప్ప సంప్రదాయం బతుకమ్మ అని పీఏసీ ఛైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. సద్దుల బతుకమ్మ పర్వదినం సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బె స్టాస్ కాలనీ లో సద్దుల బతుకమ్మ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ అని, అతి పవిత్రమైన పండుగ బతుకమ్మ అని, ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.



గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ పోచమ్మ బస్తీలో తెలంగాణ జాగృతి కుత్బుల్లాపూర్ కన్వీనర్ సంధ్య రెడ్డి నవీన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల దృశ్యం

# అనుమతులేని షెడ్లను తొలగించాలి




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30, (తెలంగాణ దిశ)** :నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో అనుమతి లేకుండా నిర్మిస్తున్న షెడ్లను తొలగించాలని బాచుపల్లి మండల సిపిఐ కార్యదర్శి మంగళవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ ఎ. రమేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు వ్యాపారస్తులు స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కు ఎలాంటి అభివృద్ధి రుసుము చెల్లించకుండానే హిస్టారీతిగా అక్రమ నిర్మాణాలు, అనుమతులేని షెడ్లను నిర్మిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ కు డబ్బులు కట్టకుండా ఎగవేస్తున్నారని గుర్తు చేశారు. ఇలాంటి వాటిపై కార్పొరేషన్ అధికారులు తగిన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న వారిపై భారీగా జరిమానా విధించి అలాంటివి భవిష్యత్తులో జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు ఆశి యాదయ్య, పొన్నగంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధ పూజ కర్తవ్యానికి, సేవా భావానికి గౌరవం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జంట సర్కిళ్లు కుత్బుల్లాపూర్, గాజుల రామారం సర్కిల్ కార్యాలయాలలో దసరా వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఆయుధ పూజా కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుధ పూజ అంటే పనిముట్లకు పూజ మాత్రమే కాదు, మన కర్తవ్యానికి, సేవా భావానికి గౌరవమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్లు నర్సింహా, మల్లారెడ్డి, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్కు స్థలాన్ని శుభ్రం చేయించిన కాంగ్రెస్ నేత కొత్త అంజిరెడ్డి



ఏఎస్ రావునగర్, సెప్టెంబర్ 30, (తెలంగాణ దిశ) :ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ కాలనీ కుషాయిగూడ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (జమ్మిగడ్డ) ఎదురుగా ఉన్న పార్కు స్థలాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి శుభ్రం చేయించారు. ఇటీవల కురిసిన వర్షానికి చిట్టడివిని తలపిస్తున్న పార్కు స్థలాన్ని శుభ్రం చేయించాలని స్థానికులు కోరడంతో జిహెచ్ఎంసి అధికారుల సహకారంతో పార్కు స్థలాన్ని శుభ్రం చేయించారు. జెసిబి సహాయంతో పార్కులో చెట్లు, చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. దీంతో కాలనీవాసులు అంజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# మళ్లీ పాలిటిక్స్ లోకి వెంకయ్య...?



న్యూఢిల్లీ, : మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు స్థితప్రజ్ఞుడు. బిజెపిలో ట్రబుల్ షూటర్ గా పేరు తెచ్చుకున్నారు. ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేసిన తర్వాత క్రియాశీలక రాజకీయాలు తగ్గించారు వెంకయ్య నాయుడు. అయితే ప్రస్తుతం ఉపరాష్ట్రపతి ఎన్నిక నోటిఫికేషన్ వచ్చిన తరుణంలో.. వెంకయ్య నాయుడు ఢిల్లీలో బిజీగా గడుపుతుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకవైపు ప్రధాని మోదీ తో ఏకాంత సమావేశాలు.. ఆర్ఎస్ఎస్ ముఖ్యులతో భేటీలు.. ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతున్నాయి. కేంద్రంలో మారుతున్న లెక్కలతోనే వెంకయ్య నాయుడు ఎంట్రీ ఇచ్చారన్న ప్రచారం సాగుతోంది. వెంకయ్య నాయుడు రాజకీయాల్లో తిరిగి యాక్టివ్ అవుతారా? ఉపరాష్ట్రపతి పదవిని మరోసారి అందుకుంటారా? లేకుంటే బిజెపి జాతీయ చీఫ్ గా బాధ్యతలు తీసుకుంటారా? అన్న టాక్ అయితే ప్రారంభం అయింది.వెంకయ్య నాయుడు బిజెపిలో సుదీర్ఘకాలం పనిచేశారు. బిజెపి జాతీయ అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు. ఆర్ఎస్ఎస్ నుంచి ప్రారంభమైన వెంకయ్య నాయుడు ప్రస్థానం ఉపరాష్ట్రపతిగా ముగిసింది. అయితే వెంకయ్య నాయుడును భారత రాష్ట్రపతి చేస్తారని అంతా భావించారు. కానీ బిజెపి పెద్దల ఆలోచన వేరేలా సాగింది. గిరిజన మహిళ ద్రౌపది ముర్మును తెరపైకి తెచ్చి రాష్ట్రపతి పీఠంపై కూర్చోబెట్టారు. తద్వారా గిరిజనులతో పాటు మహిళల మనసును గెలిచారు. ద్రౌపది ముర్ము ఎంపిక తో ఒడిస్సాలో బిజెపికి సానుకూలత కనిపించింది. ఆ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి కారణం అయ్యింది. అయితే వెంకయ్య నాయుడు సేవలను బిజెపి ఎలా వాడుకుంటుందోనన్న చర్చ జరిగింది. కానీ గత కొద్ది రోజులుగా రాజకీయాలకు దూరంగా ఉన్నారు వెంకయ్య నాయుడు. అయితే కేంద్రంలో మారిన పరిస్థితుల నేపథ్యంలో వెంకయ్య నాయుడు అవసరం ఏర్పడినట్లు తెలుస్తోంది.బిజెపి జాతీయ అధ్యక్ష పదవి భర్తీకి ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. అయితే అంతకంటే ముందే ఉపరాష్ట్రపతిగా ఉన్న వ్యక్తి రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎంపిక అనివార్యంగా మారింది. అయితే దక్షిణాది రాష్ట్రాలకు చాన్స్ ఇవ్వాలని బిజెపి పెద్దలు భావిస్తున్నారు. కానీ ఈ విషయంలో ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు. ఇటీవల ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకత్వం మధ్య అభిప్రాయ భేదాలు వచ్చాయని ప్రచారం జరుగుతోంది. అందుకే ట్రబుల్ షూటర్ గా పేరు పొందిన వెంకయ్య నాయుడును బిజెపి పెద్దలు పిలిచారని.. ఆ సమస్యకు ఒక పరిష్కార మార్గం చూపించాలని కోరారని.. అందుకే వెంకయ్య నాయుడు వరుసగా భేటీలు జరుపుతున్నారని తెలుస్తోంది. అయితే మరోసారి ఉపరాష్ట్రపతి పదవిని వెంకయ్య నాయుడు తీసుకునే అవకాశం లేదు. దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వాలనుకుంటే.. తమిళనాడుతో పాటు కర్ణాటక నేతల పేర్లను పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. మొన్న మధ్యన బీహార్ ప్రధాని నితీష్ కు ఉపరాష్ట్రపతి పదవి ఆఫర్ చేసినట్లు ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు వెంకయ్య నాయుడును పిలిచి చర్చిస్తుండడంతో అసలు ఎంపిక ఎలా ఉంటుందా అన్న ఉత్కంఠ కొనసాగుతోంది.మరోవైపు బిజెపి జాతీయ అధ్యక్ష పదవిని భర్తీ చేయాలని భావిస్తోంది హై కమాండ్. ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం ముగిసింది. పైగా ఆయన కేంద్ర మంత్రి కూడా. బిజెపిలో జోడు పదవులు ఉండకూడదు అన్నది నిబంధన. అందుకే వెంకయ్య నాయుడుకు బిజెపి జాతీయ పగ్గాలు అప్పగిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రధానితో 40 నిమిషాలు భేటీ అయిన వెంకయ్య నాయుడు.. ఆర్ఎస్ఎస్ ముఖ్యులతో సైతం గంట పాటు కీలక చర్చలు జరిపారు. దీంతో వెంకయ్య నాయుడు సేవలను బిజెపి వినియోగించుకుంటుందన్న ప్రచారం పతాక స్థాయికి చేరుకుంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# మద్యం దుకాణాల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు, పార్కింగ్ సమస్యలు

- మద్యం సేవించిన మందుబాబులు రోడ్లపై వీరంగం
- అధిక ధరలకు గ్లాసులు, నీళ్లు, తినబండారాల అమ్మకాలు
- నిబంధనల విరుద్ధంగా సిట్టింగులు - పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు




**కుషాయిగూడ, సెప్టెంబర్ 30, (తెలంగాణ దిశ) :** కాప్రాలో వైన్స్ షాపుల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు, పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయి. సర్కిల్ పరిధిలోని అనేకచోట్ల మద్యం సేవించిన మందుబాబులు రోడ్లపై వీరంగం సృష్టిస్తున్నారు. నిబంధనల విరుద్ధంగా సిట్టింగులు కొనసాగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. అనేక చోట్ల నివాస ప్రాంతాలలో ఉన్న వైన్ షాపులను తొలగించాలని ఆయా కాలనీ వాసులు ఆందోళనలు, ఫిర్యాదులు చేస్తున్న ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

వైన్స్ షాపులలో అధిక ధరలకు నీళ్లు, సోడాలు తినుబండారాలు విక్రయిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. నాణ్యతలేని తినుబండారాలు అమ్ముతున్న చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. తరచూ వైన్స్ షాపులను తనిఖీ చేయవల సిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంతో పాటు మామూళ్ల మత్తులో వైన్స్ షాపులను గాలికి వదిలేసారని విమర్శలు వినిపిస్తున్నా యి. మద్యం విక్రయం విషయంలో ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేస్తుండగా, కొన్నిదుకాణాలు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వంనిర్ణయించిన సమయాలకు విరుద్ధంగా రాత్రి వేళల్లోనూ విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గాంధీ జయంతి, వర్ధంతిల సందర్భంగా వైన్ షాపుల చుట్టుపక్కల అమ్మకాలు జరుగుతున్న పట్టించుకునే నాధులే కరవయ్యారు.

అదనంగా కొంత మంది ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి వసూలు చేస్తున్నాయన్న ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో మితిమీరిన లాభాల కోసం నిబంధనలను విస్మరించడం వినియోగదారులపై భారం పెంచుతోంది. అలాగే, మద్యం దుకాణాలవద్ద ట్రాఫిక్ ఇబ్బందులు, పార్కింగ్ సమస్యలు, మద్యం సేవించి రోడ్లపై తలెత్తే వివాదాలు స్థానిక ప్రజలకు తలనొప్పిగా మారుతున్నాయి. నివాస గృహాల మధ్యలో ఉన్న వైన్ షాపులను తొలగించాలని స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా సమస్యలు కొనసాగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకుని, అక్రమాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.


# సీనియర్లు సైలెంట్..

**తిరుపతి, తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత కొందరు కీలక నేతలు మౌనంగా ఉండటం పార్టీలో చర్చనీయాంశ మైంది. మంత్రివర్గ విస్తరణ జరిగిన తర్వాత అందరూ సైలెంట్ గా మారిపోయారు. అందులోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరులోనూ కీలకమైన నేతలు సైలెంట్ గా ఉండటం పార్టీకి ఇబ్బందికరంగా మారింది. తమకు ఖచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందని భావించిన ఆ నేతలు చివరకు ఛాన్స్ దక్కకపోవడంతో వారంతా నిరాశా నిస్పృహలోనే ఉన్నారని అర్థమవుతుంది. చంద్రబా బు నాయుడు చిత్తూరు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు మినహా మరే సందర్భంలో వీరు పెద్దగా కనిపించడం లేదు. అలాగే విపక్షాలు చేసే విమర్శలకు సయితం కౌంటర్లు ఇవ్వడం లేదు. అందులోనూ ముఖ్యంగా మాజీ మంత్రి ఎన్. అమర్ నాథ్ రెడ్డి అస్సలు కనిపించ డమే మానేశారు. ఎన్నికలకు ముందు జోరుగా, హుషారుగా కనిపించి న అమర్ నాథ్ రెడ్డి చివరకు సైలెంట్ గా మారారు. 1996లో పుంగనూరు నియోజకవర్గంకి జరిగిన ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. యన 1999లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలై, 2004లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచాడు. ఆయన డీసీసీబీ ఛైర్మన్‌గా, టీడీపీ పార్టీలో తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడిగా, చిత్తూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా కూడా పని చేశారు.2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పలమనేరు నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. . ఎన్. అమర్ నాథ్ రెడ్డి రాష్ట్ర విభజన అనంతరం 2012లో టీడీపీకి రాజీనామా చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు.తర్వాత జూన్ 2016లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని విడి టీడీపీలో చేరాడు. ఎన్. అమర్ నాథ్ రెడ్డి 2017లో జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ విస్తరణలో భాగంగా 2 ఏప్రిల్ 2017న పరిశ్రమలు, ఆహార శుద్ధి, అగ్రి బిజినెస్, కామర్స్, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖల మంత్రిగా భాద్యతలు చేపట్టారు. 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్. వెంకట గౌడ చేతిలో ఓడిపోయారు. 2024లో ఎన్నికల్లో తిరిగి టీడీపీ నుంచి విజయం సాధించారు సామాజికవర్గం పరంగా చూసినా, పార్టీలో ఎన్. అమర్ నాథ్ రెడ్డి కి ఉన్న ట్రాక్ రికార్డును చూసిన తర్వాత ఆయనకే కాదు.. టీడీపీ అధికారంలోకి వస్తే మంత్రి పదవి గ్యారంటీ అని ఎవరైనా అనుకుంటారు. అందులోనూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి మృతి చెందడంతో రెడ్డి సామాజికవర్గం కోటాలోనూ, సీనియారిటీలోనూ తనకే మంత్రి పదవి దక్కుతుందని ఎన్. అమర్ నాథ్ రెడ్డి ఆశించారు. కానీ కూటమి ప్రభుత్వం కేబినెట్ లో ఆయనకు చోటు దక్కకపోవడంతో ఒకింత అసంతృప్తికి గురయ్యారు. అందుకేనేమో అంటీముట్టనట్లు వ్యవహరిసు న్నారు. చిత్తూరు జిల్లాలో సీనియర్ నేతగా ఉన్న తనకు చోటు దక్కకపోవడంపై ఆయన ఒకింత అసహనం కూడా తన అనుచరుల వద్ద వ్యక్తం చేసినట్లు సమాచారం. మొత్తం మీద ఎన్. అమర్ నాథ్ రెడ్డి సైలెన్స్ మాత్రం పార్టీకి ఇబ్బందికరంగా మారింది.

# సొంత వాహనాలతోనే డబ్బులు తరలింపు

**విజయవాడ,తెలంగాణ దిశ:** ఏపీలో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టించిం ది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో భారీ కుంభకోణం జరిగిందని కూటమి అనుమానించింది. ప్రాథమికంగా వివరాలు సేకరించి తరువాత ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. గత కొద్దిరోజులుగా దర్యాప్తు చేస్తున్న ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం 12 మంది నిందితులను అరెస్టు చేసింది. మొత్తం 40 మంది నిందితులకు గాను.. కేసులో కీలక పాత్ర పోషించిన వారిని అరెస్టు చేయగలిగింది. ఈ మొత్తం కుంభకోణంలో 18 వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని.. 3,500 కోట్ల రూపాయలను పక్కదారి పట్టించారని చెబుతూ తొలి ఛార్జ్ షీట్ ను దాఖలు చేసింది. ఈరోజు రెండో ఛార్జ్ షీట్ కోర్టుకు సమర్పించనుంది. ప్రధానంగా ముగ్గురు వ్యక్తులకు సంబంధించి అవినీతి ఎలా చేశారో పక్కా ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. దీంతో ఈ చార్జ్ షీట్ మరింత ఆసక్తికరంగా మారింది. అయితే మళ్లీ విడత చార్జ్ షీట్ కు సంబంధించి మరో మూడు వారాల్లో కోర్టులో నివేదిస్తారని సమాచారం.మద్యం కుంభకోణంలో రాజ్ కసిరెడ్డి ప్రధాన నిందితుడు. ఆయనే సూత్రధారి అని నిర్ధారించింది ప్రత్యేక దర్యాప్తు బృందం. మద్యం వ్యాపారంలో ఆరితేరిన రాజ్ కసిరెడ్డిని అప్పటి ప్రభుత్వ పెద్దలు ముడుపుల వ్యవహారాన్ని అప్పజెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఆయన అరెస్ట్ చాలా నాటకీయంగా జరిగింది. ఈ కేసులో ఏ 5 నిందితుడు విజయసాయిరెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ నేత అయిన విజయసాయిరెడ్డి కాకినాడ సి పోర్ట్ కేసు విచారణకు హాజరయ్యారు. ఆ సందర్భంలోనే ఆయన చెప్పుకొచ్చారు రాజ్ కసిరెడ్డి గురించి. మొత్తం ఈ కుంభకోణానికి సూత్రధారి రాజ్ కసిరెడ్డి అని.. హైదరాబాద్ వేదికగా అనేక సిట్టింగులు జరిగాయని.. తాను సైతం ఆ సిట్టింగ్లలో పాల్గొన్నానని.. కానీ తనకు ఆ కుంభకోణంతో సంబంధం లేదని తేల్చి చెప్పారు. అయితే ఇలా విజయసాయిరెడ్డి చెప్పుకొచ్చారో లేదో.. మద్యం కుంభకోణం కేసులో భారీ అరెస్టులు జరిగాయి. ముఖ్యంగా అప్పటి సీఎంఓ అధికారి ధనుంజయ రెడ్డి, ఓ ఎస్ డికృష్ణమోహన్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప అరెస్టయ్యారు.అయితే ఈ రెండో ఛార్జ్ షీట్ లో ధనుంజ య రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప పాత్ర గురించి ప్రత్యేక దర్యాప్తు బృందం ఆధారాలతో నివేదించినట్లు తెలుస్తోంది. మద్యం డిస్టలరీలతో సమావేశాలు జరిగినప్పుడు నేరుగా అప్పటి సీఎంఓఅధికారి ధనంజయ రెడ్డి పాల్గొనేవారని.. అలా వచ్చిన ముడు పులలో తన వాటాగా వచ్చిన సొమ్మును సొంత కారులో తరలించే వారు అని.. ఆ సొమ్ముతో హైదరాబాద్ తో పాటు బెంగళూరులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని పక్కా ఆధారాలు సేకరించింది సిట్. మరోవైపు కృష్ణమోహన్ రెడ్డి నేరుగా డిస్టలరీల నుంచి ముడుపులు వసూలు చేసి అంతిమ లబ్ధిదారుడుకు తరలించే వారని.. ఆయన సైతం తన వాటాగా వచ్చిన సొమ్మును వ్యాపారాలకు వినియోగించా రని సిట్ గుర్తించింది.

# సూర్యలంక బీచ్ కు మహర్దశ..



**గుంటూరు, తెలంగాణ దిశ :** పర్యాటక రంగం మీద ఏపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్‌ను అభివృద్ధి చేయాలని సంకల్పించింది. స్వదేశీ దర్శన్ 2.0 కార్యక్రమం కింద సూర్యలంక బీచ్ అభివృద్ధికి కేంద్రం రూ.98 కోట్లు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో సూర్యలంక బీచ్‌లో మౌలిక వసతుల అభివృద్ధి, పార్కింగ్ సౌకర్యాలు,. ఎలక్ట్రికల్ మినీ బస్సులు, బ్యాటరీ వాహనాలు వంటివి ఏర్పాటు చేయాలని అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. తొలివిడతలో 50 కోట్ల పనులకు టెండర్లు కూడా పిలిచారు.రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకు ంటోంది. అందులో భాగంగానే ఎయిర్‌డ్రోమ్‌ల అభివృద్ధి, హోమ్‌స్టేల నిర్మాణం, కారవాన్ టూరిజం వంటి సరికొత్త ఆలోచనలు చేస్తోంది. అలాగే రాష్ట్రంలో అడ్వెంచర్ టూరిజం, టెంపుల్ టూరిజం, ఎకో టూరి జం అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ఉన్న పొడవైన సముద్రతీరాన్ని పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఉ పయోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. సముద్ర తీరం వెంట ఉన్న దర్శనీయ ప్రాంతాలు, సముద్ర తీరాల అభివృద్ధి మీద ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే బాపట్ల జిల్లా సూర్యల ంక బీచ్‌కు త్వరలోనే మహర్దశ పట్టనుంది.సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వం సహకారంతో సూర్యలంక బీచ్ ను అన్నిరకాలుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా కేంద్ర పథకమైన స్వదేశీ దర్శన్ 2.0 కింద సూర్యలంక బీచ్‌ను అభివృద్ధి చేయనున్నారు. స్వదేశీ దర్శన్ 2.0 కార్యక్రమం కింద సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.98 కోట్లు మంజూరు అయ్యాయి. దీంతో బీచ్ అభివృద్ధి కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదిక కూడా రూపొందించారు. తొలిదశలో రూ.50 కోట్ల పనులకు టెండర్లు పిలిచిన అధికారులు..


త్వరలోనే కాంట్రాక్టర్లకు పనులు అప్పగించనున్నారు. పనులన్నీ సకాలంలో పూర్తి అయితే సూర్యల ంక బీచ్ రూపురేఖలు మారిపోనున్నాయి.స్వదేశీ దర్శన్ కింద మంజూరైన 98 కోట్ల రూపాయల నిధులతో సూర్యలంక బీచ్‌కు ఇరువైపులా స్వాగత ద్వారాలు ఏర్పాటుచేస్తారు. అలాగే కార్లు,బస్సులు, బైకుల కోసం పార్కింగ్ సౌకర్యాలు అభివృద్ధి చేయనున్నారు. సముద్ర తీరంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించి షాపులు ఏర్పాటు చేయనున్నారు. అలాగే సైక్లింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టనున్నారు. పాదచారుల కోసం వాకింగ్ ట్రాకులు.. బీచ్ చూడటానికి వచ్చే పర్యాటకుల కోసం రిసార్టులు, వ్యూపాయింట్‌లు నిర్మించనున్నారు.అలాగే సూర్యలంక బీచ్‌లో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసి పటిష్టమైన భద్రతాఏర్పాట్లు చేయనున్నారు. డస్ట్‌బిన్‌ల ద్వారా చెత్త సేకరణ, రెండు ఎలక్ట్రికల్ మినీ బస్సులు, బ్యాటరీ వాహనాలు అందుబాటులో ఉండనున్నాయి. కార్లు, ఫోర్ వీలర్స్ కోసం 5 ఛార్జింగ్ స్టేషన్లు, ద్విచక్ర వాహనాల కోసం 3 ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు.

# అలా అడ్డంగా బుక్ చేసేశాడు..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** మేడం మీ బాంచన్.. నేను అంత ఇచ్చుకోలేను. అసలు ఆ భూమి మాకు వంశపారంపర్యంగా వస్తోంది. ఈ భూమికి సంబంధించి ప్రొసీడింగ్ కాపీ ఇవ్వడానికి ఇన్ని రోజులు మమ్మల్ని తిప్పిస్తున్నారు. ఇది మీకేమైనా న్యాయమా.. పైగా డబ్బుల కోసం మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు.. ప్రభుత్వ పరంగా జీతం తీసుకుం టున్నారు కదా.. జర మా పని చేయండి" అంటూ పదేపదే వారు బతిమిలాడారు. ఆయనప్పటికీ ఆ మేడంగారు వినిపించుకోలేదు. పైగా డబ్బులు ఇస్తేనే పనిచేస్తానని చెప్పింది. దీంతో వారికి ఒళ్ళు మండింది.15వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు వికారా బాద్ కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడింది. రెవిన్యూ సెక్షన్లో ఆమె కీలక అధికారిగా పనిచేస్తున్నది. నవీపేట మండలం తహసీల్దార్ కార్యాలయానికి ప్రొసీడింగ్ కాపీ పంపించాలని ఓ వ్యక్తి కొద్దిరోజులుగా సుజాత చుట్టు తిరుగుతున్నారు. అయితే ఆమె లంచం ఇస్తేనే ఆ కాపీ పంపిస్తానని చెప్పడంతో.. అతడు ఆమెను బతిమిలాడాడు. ఆయినప్పటికీ సుజాత ఒప్పుకోలేదు. పైగా తనని కలవడానికి అతడు వచ్చిన ప్రతిసారి తిరస్కారంగా సమాధానం చెప్పింది. దీంతో అతడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారులకు చెప్పాడు. వారు సూచించిన విధంగా కెమికల్ కోటెడ్ కరెన్సీని మంగళవారం వికారాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో ఇచ్చాడు. అతని వద్ద డబ్బు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా సుజాతను పట్టుకున్నారు.సుజాత రెవెన్యూ విభాగంలో కీలక హోదాలో పనిచేస్తున్నప్పటికీ.. ఆమె మీద విపరీతమైన అవినీతి ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఓ ప్రాంతంలో పనిచేస్తూ.. అక్కడి రైతుల భూములకు సంబంధించిన దస్త్రాలు ఇవ్వడానికి ఆమె లంచం డిమాండ్ చేశారు. అప్పట్లో ఆ రైతులు రెవెన్యూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు ఆమెపై చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ సుజాత పనితీరు మారలేదు. వికారాబాద్ లో కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆమె.. ప్రతి పనికి ఒక రేట్ ఫిక్స్ చేశారు. చివరికి ఏసీబీ అధికారులకు ఇలా దొరికిపోయారు. వికారాబాద్ కలెక్టరేట్లో ఏసీబీ అధికారులు చేసిన దాడుల్లో రెవెన్యూ అధికారి దొరకడం సంచలనం కలిగిస్తోంది. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఏసీబీ అధికారులు విస్తృతంగా దాడులు చేస్తున్నారు. లంచాలు తీసుకుంటూ దొరికిపోతున్న అధికారుల్లో రెవెన్యూ శాఖకు చెందిన వారే అధికంగా ఉన్నారు. గతంలో పురుష అధికారులు మాత్రమే ఏసీబీ దాడుల్లో దొరికేవారు. కానీ ఇప్పుడు మగ అధికారులతో మహిళ అధికారులు పోటీపడుతున్నారు. లంచాలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోతున్నారు.

## గుర్రపు డెక్క తొలిగించిన మాజీ కౌన్సిలర్.. పద్మప్రసాద్

**నర్సంపేట,తెలంగాణ దిశ:**గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పదోవార్డు పెద్ద కాలువలో గుర్రపు డెక్క కొట్టుకొచ్చి కాలువ నిండి పోవడంతో స్థానికుల కోరికమేరకు మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మున్సిపల్ అధికారులతో గుర్రపు డెక్క తొలిగించినట్లు తెలిపారు.వార్డు ప్రజలందరూ స్థానిక మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్,సానిటేషన్ ఇనస్పెక్టర్ కిరణ్ కుమార్, మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఎదురబోయిన రామస్వామి, పస్తం కృష్ణ, గుగులోతు గనేష్, మల్యాల శ్రీను,తోటకూరి నర్సింహరాములు, మద్దెల శ్రీను,కోటసురష్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# గ్రామీణ 'ఉపాధి'పై మోడీ సర్కార్ నిర్లక్ష్యం



**- నిధులు ఇవ్వకుండా మీనమేషాలు**

**- జాప్యంపై స్టాండింగ్ కమిటీ ఆగ్రహం**

న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలబింస్తున్న నిర్లక్ష్య ధోరణి మరోమారు తేటతెల్లమైంది. బడ్జెట్‌లో కేటాయించిన అరకొర నిధులను కూడా సకాలంలో మంజూరు చేయకుండా మీనమేషాలు లెక్కిస్తోంది. దీంతో ఉపాధి కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు, సామగ్రి బిల్లులకు తీవ్ర జాప్యం జరుగుతోంది. దీనిపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కార్మికులకు వేతనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు వెంటనే పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖకు సూచించింది. సామగ్రి కొనుగోలుకు సంబంధించి తాను అడిగిన ప్రశ్నకు మంత్రిత్వ శాఖ సమాధానం దాటవేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంతటి ముఖ్యమైన విషయాన్ని విస్మరించడమేమిటని నిలదీసింది. ఈ మేరకు కాంగ్రెస్ సభ్యులు సప్తగిరి ఉలాకా నేతృత్వంలోని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సోమవారం పార్లమెంటుకు నివేదిక సమర్పించింది. 2025-26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెటరీ కేటాయింపులపై కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం%ా%కార్మికులకు రూ.12,219.18 కోట్ల వేతనాలు పెండింగులో ఉన్నాయి. సామగ్రి కొనుగోలుకు సంబంధించి రూ.11,227.09 కోట్లు చెల్లించాల్సి ఉంది. ప్రస్తుత బడ్జెట్‌లో బకాయిలు 27.26 శాతంగా ఉన్నాయి. అంటే కేటాయించిన నిధులలో నాలుగో వంతు నిధులను గత సంవత్సరపు బకాయిల చెల్లింపులకే ఖర్చు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు వాస్తవ బడ్జెట్ రూ.62,553.73 కోట్లు. బకాయిల చెల్లింపులో జాప్యం కారణంగా డిమాండ్‌కు అనుగుణంగా పథకాన్ని అమలు చేయడం కష్టమవుతుందని కమిటీ తెలిపింది. వేతనాలు, సామగ్రి కింద కేంద్ర ప్రభుత్వ వాటా నిధులను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయాన్ని పటిష్టవంతం చేసుకోవాలని, బకాయిల చెల్లింపులో ఇకపై ఎలాంటి జాప్యం జరగకుండా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కమిటీ తన నివేదికలో సూచించింది.

# అమరావతిపైనే ఆశలు...




**విజయవాడ,తెలంగాణ దిశ:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాత ఫార్ములాతోనే ఈసారి కూడా ముందుకు వెళుతున్నారు. 2014 ఎన్నికల్లో ఏ ఫార్ములాతో అయితే వెళ్లారో అదే ఫార్ములాను ఈసారి కూడా ఫాలో అవుతున్నారు. ముఖ్యంగా అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. 2027 నాటికల్లా పోలవరం ప్రాజెక్టు నుంచి నీరు అందిస్తామని చంద్రబాబు నాయుడు పదే పదే చెబుతున్నారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయి. దీనికి మూడేళ్లు గడువు పెట్టారు. అంటే 2028వ సంవత్సరం నాటికి మొదటి దశ అమరావతి నిర్మాణ పనులు పూర్తి చేసే లక్ష్యాన్నిఅధికారులకు నిర్దేశించారు. అమరావతి రాజధాని నిర్మాణం మొదటి దశ నిర్మాణ పనులు పూర్తయితే కొంత హైప్ వస్తుందని భావిస్తున్నారు. భారీభవనాలతో పాటు అక్కడ అధికారుల నివాసాలకు సంబంధించిన పనులు కూడా పూర్తవుతాయి. ఈ నిర్మాణాలు పూర్తయితే అమరావతి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుంటుందన్న భావన అధికార పార్టీ నేతల్లో ఉంది. అయితే రాజధాని నిర్మాణ పనులకు సంబంధించి కాంట్రాక్టు పొందిన సంస్థలు భవన నిర్మాణ కార్మికులకూ ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని ఉపయోగించడం కొంత విమర్శలకు దారి తీస్తుంది. ఇక్కడ జరుగుతున్న పనుల్లో ఏపీకి చెందిన భవన నిర్మాణ కార్మికులను వినియోగించుకోవాలన్న డిమాండ్ వినపడుతుంది. పోలవరం ప్రాజెక్టు పనులు కూడా ప్రస్తుతం ఎనభై శాతం పూర్తయ్యాయని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. 2027 నాటికిపనులు పూర్తి చేసి ఖరీఫ్ సీజన్ కు సాగు నీరు అందించగలిగితే చాలా వరకూ ప్రభుత్వం సక్సెస్ అయినట్లే. ముఖ్యంగా రైతులు ప్రయోజనం పొంది కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడే అవకాశముందని అంటున్నారు. నీటి పారుదల శాఖ అధికారులతో పాటు కాంట్రాక్టు సంస్థల యాజమాన్యాలకు కూడా హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో పనులు పూర్తి చేయడమే కాకుండా రైతులకు సాగు నీరు అందించడంతో పాటుగా కొన్ని ప్రాంతాలకు తాగు నీటి సౌకర్యం కూడా కల్పించాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు అధికారుల వెంట పడుతున్నారు. కానీ భారీ వర్షాలకు రెండు పనులకు ఆటంకంగా మారుతుందని అధికారులు చెబుతున్నారు. రాజధాని అమరావతిలో ఇంకా వర్షపు నీటిని తోడేందుకు మోటార్లను ముమ్మరంగా వినియోగిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ పోటెత్తుతున్న వరద పనులకు ఆటంకంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో అనుకున్న లక్ష్యానికి పోలవరం, అమరావతి పనులు పూర్తవుతాయా? లేదా? అన్న సందేహం కొంత అధికార పార్టీ నేతల్లో కనిపిస్తుంది. జమిలి ఎన్నికలు వస్తే ముందుగానే ఎన్నికలు వస్తే ఇక పనులు అసంపూర్తిగా నిలిచిపోతాయేమోనన్న ఆందోళన వ్యక్తమవుతుంది. అందుకే చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో ఈ ఫార్ములా అనుకూలంగా పనిచేస్తుందా? లేదా? అన్నది కాలమే నిర్ణయిస్తుంది.

# రైతులకు ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

**భూపాలపల్లి,తెలంగాణ దిశ:** రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సచివాలయం నుండిజిల్లా కలెక్టర్లతో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎస్ రామ కృష్ణా రావు, ఇతర కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ భారతి దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్యా రాకూడదని స్పష్టం చేశారు. లబ్దిదారులకు దగ్గరలోని రీచ్ ల నుండి ఉచిత ఇసుక ఇవ్వాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పకడ్బందీగా అమలు చేయాల్సిన బాద్యత జిల్లా కలెక్టర్లదేనని మంత్రి స్పష్టం చేశారు. భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని, సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని, సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో 8.65 లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ , అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్దం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్‌ల్యాండ్, లబ్దిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు. దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా స్పష్టంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్దాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిపీవోలకు , జె ఎన్ టి యు ఆధ్వర్యంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేసి పరీక్ష సజావుగా నిర్వహించాలన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పేదవానికి ఏ సమస్య రాకూడదు పేదవాని సొంతింటి కల నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మెస్త్రి ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమెంట్, ఇనుము విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏలాంటి సమస్య రాకుండా చూడాలని తెలిపారు. అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని , ఇది సరైన విధంగా లబ్దిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులపై రవాణా భారం అధికంగా పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందేవిధంగా చూడాలన్నారు. బేస్‌మెంట్ నిర్మాణం కోసం అక్కడక్కడ అందుబాటులో ఉన్న మట్టిని తీసుకెళ్తున్న లబ్దిదారులపై పోలీసులు కేసులు నమోదుచేయడం సరైన చర్య కాదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా కూడా ప్రతి చెల్లింపులు జరుపుతున్నామని అయితే సాంకేతిక సమస్యలతో కొంతమంది లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని ఇటువంటి సమస్యలను గుర్తించి లబ్దిదారునికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రెండు పడక గదుల ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు కేటాయించాలన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన భోజనం, విద్య అందించేందుకు కృషి చేయాలని అన్నారు ఎంవిద్యార్థుల బాగోగులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్లు పరిశీలించాలని తెలిపారు.

# కొంప ముంచుతున్న డేటింగ్ యాప్స్..




**హైదరాబాద్,తెలంగాణ దిశ:** ప్రస్తుతం డేటింగ్ యాప్‌లు ఎక్కువగా ఉంటున్నాయి. ఇందులో తెలియని వ్యక్తులతో డేటింగ్ చేస్తుంటారు. చివరకు ఇదే కొంపముంచుతుంది. తాజాగా ఇలాంటి ఘటనే హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎల్‌జీబీటీ డేటింగ్ యాప్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఓ 65 ఏళ్ల వ్యక్తి ఓ యువకుడితో మాట్లాడా డు. మొదట్లో చాటింగ్ చేసుకునే వారు. ఆ తర్వాత ఓ హోటల్‌లో ఇద్దరు కలిశారు. వీరిద్దరూ కలిసి నగ్నంగా ఉన్న సమయంలో మరో ఇద్దరు వ్యక్తులు వీరి ఫొటోలు తీసి బెదిరించారు. 65 ఏళ్ల వ్యక్తి నుంచి డబ్బులు వసూలు చేశారు. ఎన్ని సార్లు ఇచ్చినా మళ్లీ అడగడంతో ఆ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారుప్రస్తుతం హైదరాబాద్‌లో ఇలాంటి కేసులు పెరుగుతున్నాయి. ఇలాంటి డేటింగ్ యాప్‌లో కలిసి మోసం చేస్తున్నారు. ఎక్కువగా స్వలింగసంపర్కుల మధ్య ఇలాంటివి జరుగుతున్నాయి. సాధారణంగా ఈ ఎల్‌జీబీటీ యాప్స్‌లో లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్‌జెండర్స్ ఉంటారు. ఇందులో ఎవరైతే ధనికులు ఉంటారో వారినే టార్గెట్ చేసి మోసం చేస్తున్నారు. వీరికి ఈయాప్స్ ద్వారాదగ్గర అయ్యి ముగ్గు లోకి దించుతున్నారు. ఆ తర్వాత వారిని హోటల్స్, ఫామ్ హౌస్‌లకు పిలిచి మత్తులోకి దించి నగ్న ఫొటోలు తీస్తున్నారు. ఇటీవల హైదరా బాద్‌కి చెందిన మరో డాక్టర్‌కు కూడా ఇలానే జరిగింది. ఒక యాప్‌లో పరిచయమైన వ్యక్తితో చాటింగ్ చేశాడు. ఆ తర్వాత ఆ వ్యక్తి పిలవగానే ఒక ఫామ్‌హౌస్‌కు వెళ్లాడు. అక్కడ ఇద్దరూ మద్యం తాగారు. మద్యం మత్తులో ఉన్నప్పుడు, ఆ వ్యక్తి డాక్టర్ నగ్న ఫోటోలు తీశాడు. ఈ విషయం తెలియని డాక్టర్ అక్కడి నుంచి తిరిగి వచ్చాడు. కానీ కొన్ని రోజుల తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు డాక్టర్ నగ్న ఫోటోలను వాట్సాప్‌లో పంపి, బ్లాక్ మెయిల్ చేయడం మొదలుపెట్టారు. భయపడిన డాక్టర్ మోసగాళ్లు అడిగిన డబ్బులు ఇచ్చారు. ఇలాంటి కేసులు ఎక్కువగా రావడంతో పోలీసులు వీరిపై నిఘా పెట్టారు. డేటింగ్స్, ట్రాన్స్ వారిని గుర్తిస్తున్నారు. మోసం చేసేవారు ముందుగా ఎల్‌జీబీటీ యాప్స్‌లో సభ్యత్వం తీసుకుంటారు. ఆ తర్వాత పలుకుబడి, డబ్బులు ఉన్న వారిని టార్గెట్ చేస్తారు. వారితో ప్రేమగా మాట్లాడి, స్నేహం చేసి మెల్లిగా తమ ఉచ్చులోకి లాగుతారు. ఇలాంటి మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. ప్రస్తుతం సోషల్ మీడియా ఎక్కువ కావడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. తెలియని వ్యక్తులను కలిసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఎక్సైజ్ సీఐ,ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు..




**జమ్మికుంట,తెలంగాణ దిశ:** స్థానిక జమ్మికుంట గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జమ్మికుంట ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సీఐ, మాధవి లత, ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. దీనిని ఉద్దేశించి ఎక్సైజ్ సీఐ,మాట్లాడుతూ డ్రగ్స్ అనే మహమ్మారి యువత బానిస అవుతే వారి జీవితం సర్వనాశనం అవుతుందని అంతేకాకుండా కన్న తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నిర్వీర్యం చేసిన వాళ్ళు అవుతారని డ్రగ్స్ అమ్మేటువంటి లేదా డ్రగ్స్ తీసుకునేటువంటి విద్యార్థిని విద్యార్థులు కావచ్చు ఇంకా ఎవరైనా మీకు తెలిసిన వారు ఉంటే ఎక్సైజ్ సీఐ, కు సమాచారం ఇవ్వవలసి ఒదిగా పిల్లల్ని ఉద్దేశించి సీఐ మాధవి లత, తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వి.పెద్దన్న, మరియు ఎండి ఫయాజుద్దీన్, శైలజ, ప్రిన్సిపల్ కుమారస్వామి, అధ్యాపకులు రాగశ్రీ, అంజిబాబు, రమేష్,సాగర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

# విభజనతో పాటే కాశ్మీర్ చిచ్చు



## నాటి పాలకుల దృష్టి లోపం

## సమర్థ నాయకత్వ లోపంతో సమస్యలు

న్యూఢిల్లీ, : బ్రిటిష్ పాలకలు దేశాన్ని విభజించడమే కాకుండా.. అనేక మెలికలు పెట్టి వెళ్లారు. అలాంటి దాంట్లో కాశ్మీర్ సమస్య ఒకటి. నేటికీ అది రావణకాష్టంగా మారడానికి కారణం వారి కుత్సిత రాజకీయ తంత్రమే. వెళుతూవెళుతూ సంస్థానాలను వారి స్వేచ్ఛకు వదిలేసి వెళ్లారు. ఇదే క్రమంలో భారత్ ఆశ్రయం పొంది భారత్‌లో విలీనం కావడానికి కాశ్మీర్ రాజు హరిసింగ్ చేసిన ప్రయత్నాల ను విభజిత పాక్ అడ్డుకుంది. కొంత భాగాన్ని ఆక్రమించడంతో దిక్కులేని స్థితిలో కాశ్మీర్ రాజు భారత్ ఆశ్రయం పొందాడు. అయితే ఆనాటి ప్రధాని నెహ్రూ తాత్సారం, ఉదాసీనత కారణంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య అలాగే ఉండిపోయింది. అలాగే 370 ఆర్టికల్‌తో కొత్తచిచ్చును కూడా నెహ్రూ రాజేశారు. తొలుత కశ్మీర్ రాజు హరిసింగ్ స్వతంత్రంగా ఉంటానని చేసి, పాకిస్థాన్‌తో మమేకం అయ్యేందుకు ప్రయత్నించారు. కానీ వెంటనే తమతో మమేకం కాకపోవడంతో పాకిస్థాన్‌లోని ప్రభుత్వం ఆక్రమిత కశ్మీర్ భాగంలోని గిరిజనులను ఉసిగొలిపితే కశ్మీర్ రాజు హరిసింగ్.. నాటి నెహ్రూ ప్రభుత్వాన్ని శరణు కోరారు. తర్వాత కశ్మీర్ కూడా భారతదేశంలో భూభాగమైనా.. ఆక్రమిత కాశ్మీర్ సమస్యనేటికీ తెగడంలేదు. కాశ్మీర్ రాజు ఒప్పందం మేరకు కాశ్మీర్ యావత్తూ భారత్ భూభాగంగా ఉండాలి. కానీ పాక్ పాలకు తీరు, నాటి భారత్ పాలకుల ముందు చూపు లేకపోవడం కారణంగా నేటికి దానిని రావణ కాష్టంగా మార్చేశాయి. మిలిటెంట్ల చొరబాట్లు, పాక్ సైన్యం అకారణంగా కాల్పులు జరుపడం నిత్యకృత్యంగా మారింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారి తీసింది. మత ఘర్షణల నివారణకే దేశ విభజన వందేండ్ల పోరాటం తర్వాత భారత్ 1947లో వలస పాలకుల నుంచి విముక్తి పొందింది. బ్రిటన్ పార్లమెంట్ స్థానంలో భారత స్వాతంత్ర్య చట్టం అమలులోకి వచ్చింది. ఆగస్టు 15వ తేదీ నుంచి బ్రిటీషువారి పాలన ముగుస్తుందని ఆ చట్టం నిర్దేశించింది. అలాగే దేశాన్ని రెండు సార్వభౌమ దేశాలైన ఐక్య భారత్, అధినివేశ పాకిస్థాన్‌గా విభజించాలని సూచించింది. రెండు దేశాలకు కేటాయించాల్సిన ప్రాంతాల పర్యవేక్షణకు బ్రిటీషు వారు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్‌ను రంగంలోకి దించారు. వృత్తిరీత్యా న్యాయాధికారి రాడ్‌క్లిఫ్‌ను సరిహద్దు కమిషన్‌కు చైర్మన్‌గా నియమించారు. ఒక దేశాన్ని రెండు స్వతంత్ర దేశాలుగా విడగొట్టే గీత గీయడానికి ఈ కమిషన్‌ను నియమించారు. ఢిల్లీ దేశ విభజన అనంతరం దాదాపు 1.5 కోట్ల మంది తమ నివాస ప్రదేశాలను వదిలి రాడ్‌క్లిఫ్ గీతకు అటూ ఇటూ ప్రయాణిం చారు. వారిలో కొందరు కాలినడకన, మరికొందరు రైళ్లలో, బస్సుల్లో రవాణా వసతి ఏది దొరికితే దానిలో గీత దాటారు. ఈ సందర్భంగా జరిగిన మతోన్మాద మారణకాండలో దాదాపు పదిలక్షల మంది తమ ప్రాణాలు కోల్పోయారు. లక్షల కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డాయి. వేల మంది మహిళలపై లైంగిక దాడులు జరిగాయి. దేశవిభజనతో ఒక ప్రాంతం నుంచి మరోప్రాంతానికి తరలివెళుతున్న నిరాశ్రయులైన జనంతో ఢిల్లీ గుడారాల నగరంగా మారిపోయింది. ఇండ్లను, పుట్టి పెరిగిన ప్రాంతాలను వదిలి, మతకల్లోలాల్లో సర్వం పోగొట్టుకొని శరణార్థులుగా మారారు. పాకిస్థాన్ నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, సిక్కులదీ ఇదే పరిస్థితి. అదే సమయంలో ఢిల్లీ జనాభాలో.. వలస వచ్చిన ప్రజల సంఖ్య దాదాపు మూడోవంతు వరకు చేరుకున్న దంటే.. ఏ స్థాయిలో వలసలు జరిగాయో ఊహించుకోవచ్చు. నిట్టనిలువునా చీలిన పంజాబ్ లోనూ ఇదే పరిస్థితి. పలు కాలేజీలు వలస ప్రజల శిబిరాలుగా మారిపోయాయి. కనీస సౌకర్యాలు లేక, ఆహారం లేక జనం అలమటించిపోయారు. ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ ఆహారం రోజుకు ఒక చపాతీకి తగ్గించారు. ఆకలితో అల్లాడి వేల మంది మరణించారు. ఇంతటి దారుణం తరవాత కూడా పాక్ భారత్‌తో యుద్ధం చేసి ఓడిపోయింది ఆనాడే ఆక్రమిత కాశ్మీర్ సంగతి తేల్చి వుంటే ఇవాళ ఈ గతి ఉండేది కాదని చరిత్రకారులు అంటారు.

## మాదకద్రవ్యాల వినియోగం ఆరోగ్యానికి నష్టం కలిగిస్తుంది: ఆర్జీ-3 జి.యం సుధాకర్ రావు



**కమాన్ పూర్,తెలంగాణ దిశ:** మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యానికి నష్టం కలిగిస్తుందని సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. "యాంటీ డ్రగ్స్ డే" మాదకద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జియం కార్యాలయంనందు అధికారులు, ఉద్యోగులుమాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ ను చేయడం జరిగింది. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యానికి, కుటుంబ సమైక్యతకు అపార నష్టం కలిగిస్తుందని యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యమైన జీవితాన్ని గడపాలని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా కొనసాగాలని అన్నారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, రవికుమార్, అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్. వెంకటరమణ, ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భాను ప్రసాదరావు, ఐఇ డీజీయం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగధిపతి బి.సుదర్శనం, ఏరియా సర్వే అధికారి జనార్ధన రెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, పర్చేజ్ అధికారి ఇ.నా గేశ్వరరావు తోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎక్కువైతే ముప్పే!



ఎండ మండిపోతున్నది. ఇలాంటి వేడి వాతావరణంలో చల్లచల్లని పానీయాలు తాగాలనిపిస్తుంది. ముఖ్యంగా, చెరకు రసం.. అమృతంలా కనిపిస్తుంది. అందుకు తగ్గట్టు అనేక ప్రయోజనాలనూ అందిస్తుంది. అయితే, వేసవితాపం నుంచి ఉపశమనం ఇస్తుందని గ్లాసులకు గ్లాసులు తాగేయడం ఏమంత మంచిదికాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఐసీఎంఆర్ కూడా ఇదే చెబుతున్నదని అంటున్నారు. నేషనల్ హెల్త్ సర్వీస్ (ఎన్‌హెచ్ఎస్, ఇంగ్లాండ్) సూచనల ప్రకారం.. పెద్దవాళ్లు రోజుకు 30 గ్రా. కంటే ఎక్కువ చక్కెరను తీసుకోవద్దు. 7 నుంచి 10 ఏళ్ల పిల్లలు 24 గ్రా. కంటే తక్కువగా, 4 నుంచి 6 ఏళ్ల పిల్లలు 19 గ్రా. కన్నా తక్కువగా చక్కెరను తీసుకోవాలి. ఆ పరిమితి దాటితే.. ఆరోగ్యానికి హానికరం. అయితే, 100 మి.లీ చెరకు రసంలో 13 నుంచి 15 గ్రా. చక్కెర ఉంటుందని పరిశోధనల్లో తేలింది. ఈక్రమంలో రోజుకు రెండుగ్లాసుల చెరకు రసం తీసుకున్నా.. 400 - 450 మి.లీ తాగినట్లే! ఈ లెక్కన శరీరంలోకి 45 - 50 గ్రా. చక్కెర చేరుతుంది. ఇది దీర్ఘకాలంలో ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) కూడా ఇదే విషయం వెల్లడించింది. పరిమితి ఉంటేనే..: చెరకు రసం ఆరోగ్యానికి అనేక రకాలుగా మేలుచేస్తుంది. అయితే, పరిమితి దాటితే.. అనారోగ్యం కలుగుతుంది. చెరకు రసంలో కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్, ఐరన్, పొటాషియం, భాస్వరం, కాల్షియం, మెగ్నీషియం, యాంటి ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇవి.. వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తాయి. జీర్ణ సమస్యలతోపాటు మలబద్ధకాన్నీ నివారిస్తాయి. దంతాలు, ఎముకలకు బలాన్ని ఇస్తాయి. చెరకు రసం.. అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గించి, గుండె ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తుంది.

# సులభంగా.. ఏసీ శుభ్రం!

ఎండలు మండిపోతున్నాయి. ఏటికేడు వేసవి ఉష్ణోగ్రతలూ పెరిగిపోతున్నాయి. దాంతో, ఫ్యాన్లూ కూలర్లు పక్కన పడేసి.. ఎయిర్ కండిషనర్లు కొనాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. ఒకప్పుడు ఉన్నత వర్గాలకే పరిమితమైన ఏసీలు.. ఇప్పుడు మధ్యతరగతి ఇళ్లలోనూ కొలువుదీరుతున్నాయి. అయితే, ఏసీలను ఎక్కువశాతం మంది ఏడాదిలో మూడునాలుగు నెలలు మాత్రమే వినియోగిస్తుంటారు. వేసవి ముగియగానే.. వాటిని ఆన్ చేయడమే మర్చిపోతారు. మళ్లీ మార్చి నుంచే.. ఏసీల వాడకం మొదలుపెడతారు. ఏసీని మళ్లీ వాడాలంటే.. మొదటగా దాన్ని క్లీన్ చేయాలి. నిజానికి ఆయా సంస్థల టెక్నీషియన్లతోనే ఏసీలను సర్వీసింగ్ చేయించుకుంటే మంచిది. అదనపు ఖర్చు ఎందుకని, మీరే క్లీన్ చేసుకోవాలని అనుకుంటే.. కొన్ని విషయాలను మాత్రం తప్పకుండా ఫాలో కావాలి. విండో ఏసీ, స్లిట్ ఏసీ.. రెండిటిలోనూ 'ఫిల్టర్' అత్యంత ముఖ్యమైనది. వీటితోనే ఏసీ బాగా పనిచేస్తుంది. మంచి కూలింగ్ రావాలంటే.. ఫిల్టర్ బాగుండాల్సిందే! అయితే, ఏసీ ఫిల్టర్లను శుభ్రం చేసేటప్పుడు కొందరు చిన్నచిన్న తప్పులు చేస్తుంటారు. దాంతో ఫిల్టర్లు దెబ్బతిని, పాడైపోతాయి. వాటిని బాగు చేయించాలంటే.. చాలా ఖర్చు కూడా! కాబట్టి, ఏసీ దెబ్బతినకుండా ఉండాలంటే తగిన సూచనలు పాటించాలి. ఏసీ ఫిల్టర్లను ప్రతి రెండు వారాలకు ఒకసారి శుభ్రం చేస్తుండాలి. ఇందుకోసం వాక్యూమ్ క్లీనర్‌ను వాడటం మంచిది. దీనికి సున్నితంగా ఉండే బ్రష్‌ను అటాచ్ చేసుకొని, ఫిల్టర్‌ను క్లీన్ చేసుకుంటే ఇట్టే శుభ్రమవుతాయి. గోరువెచ్చని నీటిలో తేలికపాటి డిటర్జెంట్ లేదా డిష్ సోప్ కలిపి ఫిల్టర్‌ను శుభ్రం చేయాలి. ఆ తర్వాత శుభ్రమైన నీటితో కడిగి.. గాలికి ఆరనివ్వాలి.



ఒక స్ప్రే బాటిల్‌లో వేడినీళ్లు, లిక్విడ్ సోప్ కలిపి.. ఏసీ కాయిల్స్‌ను శుభ్రం చేయడానికి వాడుకోవాలి. దీంతో కాయిల్స్ పూర్తిగా శుభ్రమవుతాయి. ఏసీ నెట్‌పై పేరుకుపోయే దుమ్మూధూళిని తొలగించడంలో బ్లోయర్ లేదా వాక్యూమ్ క్లీనర్ సమర్థంగా పనిచేస్తుంది. ఈ తప్పులు చేయకండి: ఏసీలను శుభ్రం చేయడానికి వాషింగ్ డిటర్జెంట్‌ను ఉపయోగించకూడదు. ఇది ఏసీ ఫిల్టర్‌ను దెబ్బతీస్తుంది. ఏసీ ఫిల్టర్ చాలా సన్నగా, సున్నితంగా ఉంటుంది. గట్టిగా ఉండే బ్రష్‌తో వీటిని శుభ్రం చేయాలని ప్రయత్నిస్తే.. అవి పాడయ్యే ప్రమాదం ఉంటుంది. బట్టలు ఉతికే బ్రష్ కూడా.. ఏసీ ఫిల్టర్‌కు హాని కలిగిస్తుంది. ఎక్కువ దారాలు ఉండే వస్త్రాన్ని ఉపయోగించినా.. ఏసీ ఫిల్టర్ దెబ్బతింటుంది. ఫిల్టర్‌ను శుభ్రం చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. అది గోడకైనా, నేలకైనా తగిలితే.. ఏసీ ఫిల్టర్ పాడవుతుంది.

# మీరు రోజూ తాగే టీ లేదా కాఫీలకు బదులుగా ఈ డ్రింక్స్‌ను తాగండి..



చాలా మంది ఉదయం నిద్ర లేచిన వెంటనే తమ రోజును టీ లేదా కాఫీతో ప్రారంభిస్తారు. కొందరు రోజు మొత్తం టీ లేదా కాఫీలను అదే పనిగా తాగుతుంటారు కూడా. అయితే టీ, కాఫీలను మోతాదుకు మించి తాగితే ఆరోగ్యానికి చేటు చేస్తాయి. శరీరంలో కెఫీన్ స్థాయిలు పెరిగిపోతాయి. ఇది అనేక అనారోగ్యాలకు దారి తీస్తుంది. శరీరంలో కెఫీన్ పెరిగితే జీర్ణ సమస్యలు వస్తాయి. గుండె దడగా ఉంటుంది. బీపీ పెరిగిపోతుంది. రాత్రిపూట నిద్ర సరిగ్గా పట్టదు. ఇలా శరీరంలో అధికంగా ఉండే కెఫీన్ మనకు అనేక రకాలుగా హాని చేస్తుంది. అయితే టీ, కాఫీ తాగకపోతే ఎలా..? వాటిని తాగకుండా ఎలా ఉండగలం..? అని అనుకునే వారు ఇప్పుడు చెప్పబోయే పలు డ్రింక్స్‌ను తాగవచ్చు. వీటిని టీ లేదా కాఫీకి ప్రత్యామ్నాయంగా సేవించవచ్చు. వీటిల్లో ఎలాంటి హానికర సమ్మేళనాలు ఉండవు. కనుక ఈ డ్రింక్స్‌ను తాగితే ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు.

**గ్రీన్ టీ..:** టీ, కాఫీలకు బదులుగా గ్రీన్ టీని తాగడం అలవాటు చేసుకోండి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. అధిక బరువు తగ్గుతారు. కమోమిల్, పెప్పర్ మింట్, మందార పువ్వులతో చేసిన హెర్బల్ టీలను సేవిస్తుండాలి. టీ లేదా కాఫీకి ప్రత్యామ్నాయంగా ఈ పానీయాలను సేవించవచ్చు. ఇవి జీర్ణ క్రియను మెరుగు పరుస్తాయి. వీటిల్లో కెఫీన్ ఉండదు. ఒత్తిడిని తగ్గిస్తాయి. శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణను అందిస్తాయి. టీ లేదా కాఫీకి ప్రత్యామ్నాయంగా మచా టీని కూడా సేవించవచ్చు. ఇది ఆకుపచ్చ రంగులో ఉంటుంది. అంత ఆకర్షణీయంగా ఉండదు. కానీ ఈ టీని తాగితే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు. ఈ టీలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలోని శక్తి స్థాయిలను పెంచుతాయి.

**పసుపు టీ..:** టీ లేదా కాఫీలకు బదులుగా పసుపు టీని కూడా తాగవచ్చు. కాస్త పసుపును నీటిలో వేసి మరిగించి తాగాల్సి ఉంటుంది. పసుపులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి. పసుపు రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. గాయాలు, పుండ్లు త్వరగా మానేలా చేస్తుంది. దాల్చిన చెక్క, యాలకులు, అల్లం వేసి తయారు చేసిన కషాయాన్ని టీ లేదా కాఫీకి బదులుగా తాగవచ్చు. ఇది జీర్ణక్రియను పెంచుతుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది.

**కొబ్బరి నీళ్లు..:** కొబ్బరి నీళ్లను కూడా టీ, కాఫీలకు మంచి ప్రత్యామ్నాయం అని చెప్పవచ్చు. మీకు టీ లేదా కాఫీ తాగాలని అనిపిస్తే కొబ్బరి నీళ్లను ఒక గ్లాస్ తాగండి చాలు, ఎంతో మేలు జరుగుతుంది. ఈ నీళ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కనుక బరువు పెరుగుతామన్న భయం ఉండదు. అలాగే కొబ్బరి నీళ్లను తాగితే శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. ఎండ వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలోని వేడి తగ్గి చల్లగా మారుతుంది. ఇక టీ, కాఫీలకు బదులుగా వెజిటబుల్ జ్యూస్‌ను కూడా తాగవచ్చు. కీరదోస, నిమ్మ, టమాటా, బీట్‌రూట్, క్యారెట్ వంటివి వేసి జ్యూస్ తయారు చేసి తాగితే మంచిది. ఈ జ్యూస్ వల్ల పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి మన శరీరానికి కావల్సిన విటమిన్లు, మినరల్స్‌ను అందిస్తాయి. కనుక ఈ పానీయాలను మీరు టీ లేదా కాఫీకి బదులుగా సేవించవచ్చు. ఇవి ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.



# వలయాలను వదిలించుకోండి



పెరుగుతున్న స్క్రీన్ టైమ్ వల్ల.. కళ్లు అనారోగ్యానికి గురవుతున్నాయి. ఎండలు, విటమిన్ల లోపం కూడా.. కళ్లకింద నల్లటి వలయాలకు కారణం అవుతున్నాయి. ఈ చిట్కాలు పాటిస్తే.. నల్లటి వలయాలు వదిలిపోతాయి. ఒక టీస్పూన్ నిమ్మరసానికి, కొద్దిగా కీరదోస రసం, చిటికెడు పసుపు కలిపి.. డార్క్ సర్కిల్స్‌పై అప్లయి చేయాలి. 10 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. అయితే, ఈ మిశ్రమం కళ్లలోకి పోకుండా చూసుకోవాలి. ఒక టీస్పూన్ శనగపిండిలో కొద్దిగా పసుపు, టమాట రసం వేసి పేస్ట్‌లా చేసుకోవాలి. దీనిని కంటి చుట్టూ అప్లయి చేసి.. 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. డార్క్ సర్కిల్స్‌ను తగ్గించడంలో రోజ్ వాటర్ ముందుంటుంది. రాత్రి పడుకునే ముందు రోజ్‌వాటర్‌ను కళ్లపై అప్లయి చేసి.. సున్నితంగా మర్దనా చేయాలి. దీనివల్ల డార్క్ సర్కిల్స్ తగ్గడంతోపాటు కళ్లకు చల్లదనం లభిస్తుంది. కాటన్ బాల్స్‌ను రోజ్ వాటర్‌లో ముంచి.. కళ్లపై పెట్టుకోవాలి. 10 నిమిషాల తర్వాత తీసేయాలి. ఇలారోజూ చేస్తే మెరుగైన ఫలితాలు కనిపిస్తాయి. విటమిన్ ఇ నూనె, కొబ్బరినూనె, ఆలివ్ నూనె మూడింటినీ కలిపి రాత్రి పడుకునే ముందు.. కళ్ల చుట్టూ అప్లయి చేయాలి. వేళ్లతో సున్నితంగా మసాజ్ చేసుకోవాలి. తెల్లారేసరికి చర్మం మరింత కాంతిమంతంగా కనిపిస్తుంది.

# ఆలస్యం.. విషం!

'ఆలస్యం అమృతం విషం!'.. అనే సూత్రం భోజనం విషయంలోనూ వర్తిస్తుందని చెబుతున్నారు ఆహార నిపుణులు. ఉరుకుల పరుగుల జీవితాలు, రాత్రి విధులు, పార్టీలు.. ఇలా పలు కారణాల వల్ల చాలామంది రాత్రి భోజనాన్ని ఆలస్యంగా ముగిస్తున్నారు. ఇలాంటి అలవాటు ఆరోగ్యానికి ఏమాత్రం మంచిదికాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాత్రి భోజనం లేటైతే.. పలు అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని చెబుతున్నారు. ఆలస్యంగా తినే ఆహారం.. త్వరగా జీర్ణమవ్వదు. దీంతో గ్యాస్, అసిడిటీ, కడుపుబ్బరం వంటి జీర్ణ సంబంధ సమస్యలు ఎదురవుతాయి. ఇక ఇలా భోజనం చేసి, అలా పడుకొంటే.. నిద్రకు ఆటంకం కలుగుతుంది. జీర్ణక్రియ కూడా నెమ్మదిస్తుంది. అర్ధరాత్రి భోజనం చేయడం కొందరికి అలవాటు. దీర్ఘకాలంలో ఈ అలవాటు గుండెకు హాని కలిగిస్తుంది. ఇక ఆహారం తీసుకోకపోవడం ఆలస్యమైతే.. జీవక్రియ మందగిస్తుంది. ఫలితంగా శరీరంలో కొవ్వు పెరగడం మొదలై.. ఊబకాయం బారినపడే



ప్రమాదం ఉంటుంది. రాత్రిపూట కొవ్వులు, చక్కెరతో కూడిన ఆహారం ఎక్కువగా తీసుకుంటే.. పేగు క్యాన్సర్ ముప్పు పెరుగుతుంది. రాత్రిపూట ఆలస్యంగా భోజనం చేయడం హార్మోన్ల అసమతుల్యతకూ దారితీస్తుంది. మానసిక ఒత్తిడి, డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యలను తెచ్చిపెడుతుంది. కాబట్టి భోజనానికి, నిద్రకు మధ్య కనీసం మూడు గంటలైనా విరామం ఉండాలి. రాత్రి భోజనం తర్వాత ఓ 15 నిమిషాలైనా నడవాలి.



# ఏ వడ్డీ మంచిది?

సంపాదన ఎంత పెరిగినా.. అప్పుల తిప్పలు మాత్రం తప్పడం లేదు. ఇంటి కోసమో.. కారు కొనడానికో.. వ్యక్తిగత అవసరాలకో రుణాలు తీసుకోవాల్సి వస్తున్నది. ఇలాంటి సందర్భాల్లో వడ్డీరేట్ల గురించి కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఎందుకంటే.. ఈ వడ్డీరేట్లే రుణగ్రహీతలపై ఆర్థిక భారం పెరిగేలా చేస్తాయి. ప్రస్తుతం బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు.. రెండు రకాల వడ్డీ రేట్లను వసూలు చేస్తున్నాయి. అవి.. ఫిక్స్‌డ్ వడ్డీరేటు, ఫ్లోటింగ్ వడ్డీరేటు. అప్పులు చేయడంలో ఆరితేరినవారికి వీటి గురించి తెలిసినా.. కొత్తవారికి కొంచెం కొత్తగానే అనిపిస్తాయి. పూర్తిగా తెలుసుకుంటేనే.. ఆ తర్వాత ఆర్థికభారం పడకుండా కాపాడతాయి.

ఫిక్స్‌డ్ రేట్లు: ఈ వడ్డీరేట్లు ఎప్పుడూ స్థిరంగానే ఉంటాయి. లోన్ తీసుకున్నప్పటి నుంచి.. టెన్యూర్ ముగిసేవరకు వడ్డీరేటు ఒకేరకంగా ఉంటుంది. ప్రతినెలా చెల్లించాల్సిన ఈఎంఐ కూడా అంతే ఉంటుంది. కాబట్టి, నెలకు ఎంత ఈఎంఐ కట్టాలో ముందే అవగాహన ఉంటుంది. ముఖ్యంగా.. ఎక్కువ రోజులు టెన్యూర్ లోన్ల కోసం ఈ ఫిక్స్‌డ్ వడ్డీరేట్లు బాగుంటాయి.

ఫ్లోటింగ్ రేట్లు: ఇవి మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా మారుతూ ఉంటాయి. ఫిక్స్‌డ్ రేట్ల కంటే తక్కువగా ఉండే ఈ ఫ్లోటింగ్ వడ్డీరేట్లు.. దీర్ఘకాలిక రుణాలకు ప్రయోజనకరంగా ఉంటాయి. సుదీర్ఘకాలంలో వడ్డీరేటు తగ్గింపుల నుంచి ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుంది. ఆర్బీఐ రెపో రేటును తగ్గించినప్పుడు, బెంచ్‌మార్క్ రేటు తగ్గినప్పుడు ఫ్లోటింగ్ రేటు కూడా తగ్గుతుంది. అంటే.. ఇంటి రుణంపై వడ్డీరేటు కూడా తగ్గుతుంది. దాంతో, నెలనెలా కట్టాల్సిన ఈఎంఐ కూడా తక్కువ అవుతుంది. అంతేకాదు, పలు బ్యాంకులు/ఆర్థిక సంస్థలు.. రుణాలను ముందస్తుగా చెల్లిస్తే పెనాల్టీని వసూలు చేస్తుంటాయి.

అదే.. ఫ్లోటింగ్: వడ్డీరేట్‌లో తీసుకున్న రుణాలకు ఈ సమస్య ఉండదు. కాబట్టి, ఎలాంటి ఇబ్బంది లేకుండానే రుణాలను ముందస్తుగా తీర్చే అవకాశం ఉంటుంది. అదే సమయంలో.. ఫ్లోటింగ్ వడ్డీరేట్లకు కొన్ని ప్రతికూలతలు కూడా ఉంటాయి. ఆర్బీఐ రెపోరేటు పెంచినప్పుడు, బెంచ్‌మార్క్ రేటు కూడా పెరుగుతుంది. అప్పుడు మీరు చెల్లించాల్సిన వడ్డీ రేటుతోపాటు ఈఎంఐ లేదా రుణ కాలవ్యవధి పెరుగుతుంది. ఇది.. తక్కువ ఆదాయ వర్గాలకు ఇబ్బందికరంగా మారుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈఎంఐ డిఫాల్ట్ అయితే.. క్రెడిట్ స్కోరు తగ్గిపోతుంది. అందుకే ఫ్లోటింగ్ వడ్డీ రేటుతో లోన్ తీసుకునేటప్పుడు అన్ని విషయాలూ ముందుగానే చూసుకోవాలి... ఈ రెండిట్లో ఏ వడ్డీరేటును ఎంచుకోవాలనేది వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా అప్పులు తిరిగి చెల్లించగలిగే సామర్థ్యం, రుణగ్రహీతల ఆర్థిక స్తోమతను బట్టి నిర్ణయాలు తీసుకోవాలి. దీర్ఘకాలిక ప్రణాళికలు ఉన్నవారు, ప్రతినెలా చెల్లించే ఈఎంఐ మారకూడదని అనుకునేవారికి ఫిక్స్‌డ్ వడ్డీరేటు బాగుంటుందని నిపుణులు చెబుతున్నారు. బ్యాంకుల్లో వడ్డీరేట్లు తగ్గే అవకాశాలు ఉన్నప్పుడు, తక్కువ సమయంలోనే రుణాలు తీర్చేస్తామని అనుకునేవారు ఫ్లోటింగ్ వడ్డీరేట్లు ఎంచుకోవడం ఉత్తమమని సూచిస్తున్నారు.

# సాధనతో సాధ్యమే




చిన్నప్పుడు చదివిన కుందేలు, తాబేలు పరుగు పందెం కథ గుర్తుంది కదా! నిర్లక్ష్యం ఎంత ప్రమాదమో ఆ కథ చెబుతుంది. అలాగే పట్టుదలే గెలుపుబాట అని చూపుతుంది. ఆ తాబేలు పరుగునే ఆదర్శంగా తీసుకుంది ప్రముఖ ఆంత్రప్రెన్యూర్ వినీతా సింగ్. సోనీ టీవీలో ప్రసారమయ్యే 'షార్క్ ట్యాంక్ ఇండియా' కార్యక్రమం జడ్జిగా కూడా సేవలు అందిస్తున్నది. చిన్నప్పటి నుంచి వినీతకు నడక అంటే ఇష్టం.మారథాన్ పరుగులో నిర్దేశిత సమయంలో లక్ష్యాన్ని అందుకోవాలని ఉండేది. వేగాన్ని, దూరాన్ని పట్టించుకోకుండా తన సామర్థ్యాన్నిపెంచుకోవడం కోసం చాలా కాలంగా ప్రయత్నిస్తున్నది. మొదట్లో చాలా సమయంపాటు నడిచేదట. కొన్నాళ్లకు నడక వేగం పెంచింది. ఇంకొన్నాళ్లకు పరుగు అందుకుంది. వారం వారం దూరాన్ని పెంచుకుంటూ పరుగు తీసింది. పదిహేడేండ్లుగా పరుగు ఒక కళగా సాధన చేసింది. ఇటీవల జరిగిన ముంబయి మారథాన్‌లో 42 కిలోమీటర్ల దూరాన్ని3 గంటల 58 నిమిషాల 21 సెకన్లలో చేరుకుని 'ఔరా!' అనిపించుకుంది. 'జీవితంలో ఏదైనా సాధించాలనే ప్రయత్నంలో వెంటనే విజయాన్ని ఆశించడం తప్పు కాదు. అయితే, దానికి తగినంత సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి. పరిస్థితులు అనుకూలించకపోయినా.. నిరుత్సాహపడొద్దు. అన్నిటినీ మించి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు' అని చెప్పుకొచ్చింది వినీత.

## హెచ్‌సీయూ విద్యార్థి సంఘం ఎన్నికల్లో
# ఏబీవీపీ ప్యానెల్ ఘన విజయం

హైదరాబాద్‌: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఏబీవీపీ, ఎస్ఎల్‌వీడీ ప్యానెల్ ఘన విజయం సాధించింది. నిన్న జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్ఎస్ యూఐ, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ ప్యానెల్ పోటీ చేశాయి. సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కఠిన చర్యలు తర్వాత జరిగిన ఈ ఎన్నికలు ఎంతో ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థి సంఘాలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారంలో పాల్గొన్నాయి. హైదరాబాద్ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం ఎన్నికలు 2025–26 పోలింగ్ ఈ నెల 19న ప్రశాంతంగా జరిగింది. ఈ ఎన్నికల్లో క్యాంపస్‌లోని అర్హత గల 81 శాతం విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వివిధ విభాగాలలోని 29 పోలింగ్ బూత్‌లలో ఓపికగా క్యూలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి ఎనిమిది మంది, ఉపాధ్యక్ష పదవికి ఐదుగురు, జనరల్ సెక్రటరీ పదవికి ఆరుగురు, జాయింట్ సెక్రటరీ పదవికి ఐదుగురు, సాంస్కృతిక, క్రీడా కార్యదర్శి పదవికి ఒక్కొక్కరు నలుగురు సహా కీలక ఆఫీస్ బేరర్ పదవులకు మొత్తం 169 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ, ఎబివిపి, ఎన్ఎస్‌యూఐ, డీఎస్‌యూ, ఏఎస్ఏ, ఎస్ఎల్‌విడి, ఎంఎస్ఎఫ్, ఎఐఎస్ఎ, పిడిఎస్‌యూ, బీఆర్ఎస్‌వి, ఎఐవోబిసిఎస్ఏ, బీఎస్ఎఫ్, టీఎస్ఎఫ్ వంటి శ్రేణి విద్యార్థి సంస్థలు మద్దతు ఇచ్చాయి. కాగా ఈ




ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు శనివారం ప్రారంభం కాగా అర్ధరాత్రి వరకు 40 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరిగింది. ఈ ఓట్ల లెక్కింపులో ఏబీవీపీ, ఎస్ ఎల్ వీడి ప్యానెల్ అన్ని ప్రధాన స్థానాలను క్లీన్ స్వీప్ చేసింది. ఈ ఎన్నికల్లో ఏబీవీపీ నుంచి అధ్యక్షుడిగా శివ, ఉపాధ్యక్షుడిగా దేవేందర్, జనరల్ సెక్రటరీగా శృతి, జాయింట్ సెక్రటరీగా శుక్లా, కల్చరల్ సెక్రటరీగా వేణుస్, స్పోర్ట్స్ సెక్రటరీగా జ్వాలా విజయం సాధించారు. దీంతో జాతీయవాద సంస్థ అయిన ఏబీవీపీ వరుసగా నాలుగో ప్రతిష్మాత్మ యూనివర్సిటీలో గెలిచింది. ఇదిలా ఉంటే సెంట్రల్ యూనివర్సిటీలో 7 సంవత్సరాల తర్వాత ఏబీవీపీ ప్యానెల్ భారీ విజయం సాధించింది.

## మరోసారి గాజాపై
# విరుచుకుపడ్డ ఇజ్రాయెల్ .. 91 మంది మృతి

నేషనల్ బ్యూరో: ఇజ్రాయెల్ మరోసారి గాజాపై విరుచుకుపడింది. శనివారం గాజా సిటీపై జరిగిన దాడిలో 91 మంది పాలస్థియన్లు ప్రాణాలు కోల్పోయినట్లు ఈ రోజు ఉదయం స్థానిక అధికారులు ప్రకటించారు. ఈ దాడుల్లో గాజా ప్రధాన ఆసుపత్రి డైరెక్టర్ మొహమ్మద్ అబూ సల్మియాకు చెందిన కుటుంబ సభ్యులు, ఉత్తర గాజా నుంచి పారిపోతున్న ప్రజలు కూడా చనిపోయారు. ఇజ్రాయెల్ సైన్యం నివాస గృహాలు, శరణాలయాలు,టెంట్లు, ఒక ట్రక్కును లక్ష్యం చేస్తూ దాడులు చేయడం వల్ల అధికంగా ప్రాణ నష్టం జరిగింది. గత కొంత కాలంగా జరుగుతున్న ఈ దాడుల వల్ల గాజా సిటీ నుంచి దాదాపు 4.5 లక్షల మంది వలస వెళ్లాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో ఇళ్లు కోల్పోయిన ప్రజలు రోడ్ల పక్కన తెంట్లలో నివాసం ఏర్పాటు చేస్తున్నారని సమాచారం. డాక్టర్స్ వితవుట్ బోర్డర్స్, స్థానిక సేవా ప్రతినిధులు మానవహక్కుల సహాయం అందించడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ, నిరంతర



బాంబింగ్, ఆర్టిలరీ షెల్లింగ్, క్వాడ్‌కాప్టర్ దాడుల కారణంగా పరిస్థితులు చాలా ప్రమాదకరంగా ఉన్నాయి. హమాస్ ఈ దాడిని "డాక్టర్లను నగరాన్ని వదిలి వెళ్లడానికి బలవంతం చేసే చర్యగా చెప్పుకొస్తున్నారు.

# రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు అవసరం




హైదరాబాద్‌: రవాణా రంగ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య అఖిల భారత ప్రధాన కార్యదర్శి జీవన్ సాహు డిమాండ్ చేశారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పబ్లిక్, ప్రైవేటు రవాణా కార్మికుల సమాఖ్య నాలుగో మహాసభలో ఆయన మాట్లాడుతూ, రవాణా కార్మికులు దేశ ఆర్థిక వ్యవస్థకు ఆధారస్తంభాలు అయినప్పటికీ ప్రభుత్వాలు వారిని విస్మరిస్తున్నాయని విమర్శించారు. 2024లో 31 వేలకుపైగా రోడ్డు ప్రమాదాల్లో మరణాలు చోటుచేసుకున్నాయని, ప్రతి 17 నిమిషాలకు ఒకరి ప్రాణం పోతుందని తెలిపారు. రవాణా ద్వారా 80 శాతం సరుకు, ప్రజల రవాణా జరుగుతుందని, అలాంటి రంగంలో ఉన్న కార్మికులకు సంక్షేమ బోర్డు అత్యవసరమని పేర్కొన్నారు. భారతీయ న్యాయ సంహిత 106(2)లోని 10ఏళ్ల జైలు శిక్ష నిబంధన రవాణా కార్మికులకు భారమని, దానిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిటియు అఖిల భారత ఖజానాదికారి యం. సాయిబాబు మాట్లాడుతూ ఐదు కోట్లకుపైగా రవాణా కార్మికులు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, సంస్థలకు మేలు చేసే విధానాలు మాత్రమే ప్రభుత్వం అమలు చేస్తోందని విమర్శించారు. కొత్త మోటార్ వాహన చట్టం – 2019 కార్మికులకు నష్టదాయకమని, దానిని తొలగించాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు యస్ వీరయ్య, కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ, ముడి చమురు ధరలు తగ్గినా పెట్రోలు ధరలు భారీగా పెరిగాయి. కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లు అమలు చేస్తూ కార్మికులకు ఇబ్బందులు కలిగిస్తున్న బిజెపి విధానాలపై ఉద్యమించాలన్నారు. మహాసభలో రాష్ట్ర, జిల్లా స్థాయి కార్మిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆ భూముల్లో ఉంటున్నవారు
# పేదలు కాదు : హైడ్రా రంగనాథ్

హైదరాబాద్‌: ఉదయం హైదరాబాద్ పరిధిలో గల గాజులరామారంలో హైడ్రా కొరడా ఝుళిపించింది. 275 ఎకరాల్లో ఉన్న అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసింది. దీంతో అక్కడి నివాసితులు ఆందోళనకు దిగారు. పండుగపూట తమను రోడ్డుకు ఈడుస్తున్నారని వాపోతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. గాజులరామారంలో 40 ఎకరాల్లో పేదలు నివాసాలు ఏర్పరచుకున్నారని తెలిపారు. అయితే ఆ భూముల్ని రాజకీయ నేతలు అధికారులతో కుమ్మక్కై.. కబ్జా చేసి పేదలకు విక్రయించారన్నారు.

ఈ భూముల ఆక్రమణలను తీసివేయాలని 6 నెలల్లో ఐదుసార్లు హైడ్రా అధికారులు స్థానికులతో మాట్లాడారని తెలిపారు. ప్రస్తుతం అక్కడ నివాసాలను తొలగించడం లేదని, వ్యాపార షెడ్లు, కాంపౌండ్ వాల్స్, గదులు నిర్మించి ఉన్న వాటిని కూల్చివేస్తున్నట్లు చెప్పారు. రూ. 13 వేలకోట్ల విలువైన 275 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని స్వాధీనంచేసుకుంటామన్నారు.




## బంపర్ ఆఫర్..ఇక రూ.4500కే క్రేజీ ఫోన్..వివరాలు ఇవే

ఇప్పుడు ఎక్కడ చూసినా ఆఫర్ల మాటే వినిపిస్తోంది. జీఎస్టీ లో మార్పులు అలాగే పండగ ఆఫర్లు ఇప్పుడు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఫ్లిప్కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ రేపటి నుంచి ప్రారంభం అవుతుంది. ఇలాంటి నేపథ్యంలో ప్రముఖ స్మార్ట్ ఫోన్ కంపెనీ ఏఐ ప్లస్ తమ మొబైల్ ఫోన్లపై ఆకర్షణీయమైన ఆఫర్లు ప్రకటించింది. ఏఐ ప్లస్ పల్స్ 4జి మొబైల్, ఏఐ ప్లస్ నోవా 5జి స్మార్ట్ ఫోన్ లపై భారీ డిస్కౌంట్ అందిస్తున్నారు. ఏఐ ప్లస్ పల్స్ 4%స్త్ర% అసలు ధర 6000 రూపాయలు ఉంటే ఇప్పుడు దీన్ని 4500 కి ఒదిస్తున్నారు. ఏఐ ప్లస్ నోవా ఫైవ్ జి మొబైల్ 9000 ఉంటే 2000 తగ్గించి 7వేలకు అందిస్తున్నారు. ఈ మేరకు అధికారిక ప్రకటన చేసింది కంపెనీ. బిగ్ బిలియన్ డే సందర్భంగా ఫ్లిప్కార్ట్ లో మాత్రమే ఈ ఆఫర్ లభిస్తుంది. ఫ్లిప్కార్ట్ ప్లస్ అలాగే బ్లాక్ సభ్యులకు ఒకరోజు ముందుగానే ఈ ఆఫర్లు అందుబాటులోకి వస్తాయి. తదుపరి రోజు నుంచి సాధారణ అమ్మకాలు అందుబాటులోకి వస్తాయి. ఇక ఈ స్మార్ట్ ఫోన్స్ గ్రీన్, పింక్, పర్పుల్, బ్లాక్ అలాగే బ్లూ... ఇలా 5 కలర్స్లో లభిస్తాయి.

## ఏసీలపై రూ.4500 వరకు తగ్గింపు...పూర్తి వివరాలు ఇవే !

ఏసీలు, ఇతర ఎలక్ట్రిక్ వస్తువులు కొనుగోలు చేసే వారికి శుభవార్త. రేపటి నుంచే కొత్త జీఎస్టీ రేట్లు అమలులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో ఏసీలు, డిష్ వాషర్లు, టీవీలు కొనాలనుకునే వారికి పండగ రాయితీలతో పాటు జీఎస్టీ తగ్గింపు పెద్ద ఊరట కలిగిస్తోంది. ఏసీల మీద ఏకంగా సగటున 4,500 వరకు ధరలు తగ్గనున్నాయి. ఎల్జి 1.5 టన్ ఇన్వర్టర్ స్ప్లిట్ ఏసీ ధర ఏకంగా 3600 తగ్గుతోందట. డైకిన్ 1–3 స్టార్ ఏసీ ధర... దాదాపు 4700 రూపాయల వరకు తగ్గే ఛాన్సులు ఉన్నాయని తెలుస్తోంది. గోద్రెజ్, లాయిడ్, సాంసంగ్ లాంటి కంపెనీలు కూడా తమ ఏసీల ధరలను తగ్గిస్తున్నాయి. అటు డిష్ వాషర్ల పైన 8 వేల రూపాయల వరకు ధర తగ్గుతుంది. టీవీల పైన 5 వేల రూపాయల వరకు భారీ మొత్తంలో ధరలు తగ్గుతున్నాయి. ప్రముఖ సంస్థలు గోద్రెజ్ అప్లయేన్సెస్, వోల్టాస్, డైకిన్, పానాసోనిక్, హైయర్ తదితర సంస్థలు ఇప్పటికే కొత్త ధరలను ప్రకటించాయి. దీంతో జీఎస్టీ ఎత్తివేయడంతో సామాన్య మానవులు ఎలక్ట్రానిక్ ఐటమ్స్ లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నట్లుగా సమాచారం అందుతోంది.




# ఎంఆర్‌పీ ధరలు తగ్గించిన పతంజలి ఫుడ్స్

పతంజలి గ్రూపునకు చెందిన పతంజలి ఫుడ్స్ జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలను కస్టమర్లకు అందించేందుకు తన పోర్ట్‌ఫోలియోలోని అన్ని రకాల ఉత్పత్తుల ధరలు తగ్గించినట్టు వెల్లడించింది. ఈ మేరకు ధరల తగ్గింపునకు సంబంధించి ప్రకటన జారీ చేసింది. సోమవారం నుంచి కొత్త ధరలు అమల్లోకి వస్తాయని, జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను పూర్తిస్థాయిలో వినియోగదారులకు అందిస్తామని కంపెనీ తెలిపింది. సవరించిన ధరలు ఆహారం, ఆహారేతర ఉత్పత్తులన్నిటికీ వర్తిస్తాయి. అందులో భాగంగా పతంజలి ఫుడ్స్ న్యూట్రెలా బ్రాండ్‌లో సోయా ఉత్పత్తుల ధరలను తగ్గించింది. బిస్కెట్లు, కుకీల విభాగంలో దూద్ బిస్కెట్ (35 గ్రా) ధరను రూ. 5 నుంచి రూ. 4.5కి తగ్గించింది. నూడుల్స్‌లో పతంజలి ట్విస్టీ టేస్టీ నూడుల్స్ (50 గ్రా) ఇప్పుడు రూ. 10కి బదులుగా రూ. 9.35కి లభిస్తుంది. పతంజలి ఫుడ్స్ ఓరల్ కేర్, హెయిర్ కేర్ (దంత్ కాంతి రేంజ్) రేట్లను కూడా తగ్గించింది. దంత్ కాంతి నేచురల్ టూత్‌పేస్ట్ 200 గ్రాముల ధర 120 రూపాయల నుంచి రూ. 106కి, కేష్ కాంతి ఆమ్లా హెయిర్ ఆయిల్ (100ఎంఎల్) రిటైల్ ధరలు రూ. 48 నుంచి రూ. 42కు తగ్గుతాయి. అదేవిధంగా, ఆరోగ్యం,




వెల్నెస్ ఉత్పత్తులలో ఆమ్లా జ్యూస్ (1000 ఎంఎల్) రూ. 140కి లభిస్తుంది. స్పెషల్ చ్యవన్‌ప్రాష్ కిలో ప్యాక్ ధర రూ. 337కే అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతం దీని ధర రూ. 360 ఉంది. పాల ఉత్పత్తులలో పతంజలి ఆవు నెయ్యి (900 ఎంఎల్) ధరను రూ. 780 నుంచి రూ. 732కి తగ్గించింది.

## పెరుగుతున్న క్రెడిట్ కార్డు మోసాలు..
# ఈ జాగ్రత్తలు తప్పకుండా పాటించండి




క్రెడిట్ కార్డులు వాడుతున్నవారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది. సిబిల్ స్కోర్ ఉంటే చాలు వెంటపడి మరీ బ్యాంకులు క్రెడిట్ కార్డులను కట్టబెడుతున్నాయి. ఇక ఆర్థిక అవసరాలు ఉండటంతో జనాలు కూడా వాటిని తీసుకుని తెగ వాడేస్తున్నారు. ఆ తరవాత బిల్లు కట్టలేక లబోదిబోమంటున్నారు. ఇదిలా ఉంటే మరోవైపు క్రెడిట్ కార్డు మోసాలు సైతం పెరిగిపోయాయి. ఆఫర్ల పేరుతో, %ఖ=ా% లను పంపి ఇలా అనేక రకాలుగా మోసాలకు పాల్పడుతున్నారు .అయితే అలా మోసపోవద్దు అంటే కొన్ని జాగ్రత్తలు పాటించాలి. సోషల్ మీడియాలో వచ్చే క్రెడిట్ కార్డు ఆఫర్లను గుడ్డిగా నమ్మకూడదు. అవి అఫీషియల్ వెబ్ సైట్ నుండి వచ్చాయా లేదంటే ఫేక్ వెబ్ సైట్ల నుండి వచ్చాయా అనేది నిర్ధారించుకోవాలి పంపి క్లిక్ చేయాలని కోరినట్లతే అది క్రెడిట్ కార్డు కంపెనీకి చెందినదేనా లేదా అని నిర్ధారించుకోవాలి. ఏదైనా సమాచారం ఆ వెబ్ సైట్ కు ఇచ్చే ముందు అవసరమైతే మీ ఏజెంట్ కు కాల్ చేయాలి. అంతే కాకుండా తెలియని యాప్స్ కూడా డౌన్ లోడ్ చేయకూడదు. అధికారిక బ్యాంక్ యాప్స్ మాత్రమే వినియోగించాలి. అందులో మాత్రమే మీ కార్డ్ డీటేయిల్స్ నమోదు చేయాలి. దీంతో పాటు యాప్ పర్మిషన్స్ కూడా పరిమితంగా ఉంచాలి. ఏ యాప్ ఇన్ స్టాల్ చేసినా పూర్తి పర్మిషన్స్ ఇవ్వకూడదు. ముఖ్యంగా ఫోన్ గ్యాలరీకి యాక్సెస్ ఇవ్వకూడదు.

# ధరలు తగ్గించిన అమూల్.. రూ. 40 చౌకగా నెయ్యి

అమూల్ బ్రాండ్ పేరుతో పాల ఉత్పత్తులను మార్కెట్ చేసే కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (జీసీఎంఎంఎఫ్) దాదాపు అన్ని ఉత్పత్తులపై ధరలు తగ్గించినట్టు వెల్లడించింది. నెయ్యి, వెన్న ఐస్ క్రీం, బేకరీ, ఫ్రోజెన్ స్నాక్స్‌తో సహా 700 కంటే ఎక్కువ ఉత్పత్తుల ప్యాక్‌ల రిటైల్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. కేంద్రం సవరించిన జీఎస్టీ రేటు తగ్గింపు ప్రయోజనాలను వినియోగదారులకు అందించాలని నిర్ణయించినట్టు అమూల్ తెలిపింది. కంపెనీ అధికారిక వివరాల ప్రకారం, వెన్న(100 గ్రాములు) ఎంఆర్‌పీ రూ. 62 నుంచి రూ. 58కి తగ్గింది. నెయ్యి లీటరు ధర రూ. 40 తక్కువగా రూ. 610కి, అముల్ ప్రాసెస్డ్ చీజ్ బ్లాక్ (కిలో) రూ. 30 తగ్గి రూ. 545కు చేరుకుంది. ఫ్రోజెన్ పనీర్ (200 గ్రాములు) ధర రూ. 99 నుంచి రూ. 95కి తగ్గించింది. కొత్త ధరలు సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వస్తాయి. ఐస్ క్రీం, బేకరీ సహా చీజ్, పనీర్, చాక్లెట్లు, బేకరీ శ్రేణి, ఫ్రోజెన్ డైరీ, బంగాళాదుంప స్నాక్స్, కండెన్స్‌డ్ మిల్క్, వేరుశెనగ స్ప్రెడ్, మాల్ట్ ఆధారిత పానీయాలు మొదలైన అన్ని ఉత్పత్తులపై ధరలు తగ్గించామని




కంపెనీ వివరించింది. ధరల తగ్గింపు వల్ల పాల ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతుందని, ముఖ్యంగా ఐస్ క్రీం, జున్ను, వెన్న వంటి ఎక్కువ వినియోగం ఉన్న వాటికి డిమాండ్ ఉంటుందని అముల్ భావిస్తోంది. కాగా, గతవారం మదర్ డైరీ కూడా సెప్టెంబర్ 22 నుంచి తన ఉత్పత్తులపై ధరల కోతలను ప్రకటించిన సంగతి తెలిసిందే.

## బంగారం ధర పెరిగినా.. డిమాండ్ తగ్గదు!

భారతీయులకు బంగారంపై మక్కువ కొంత ఎక్కువే. ఈ కారణంగానే పెళ్లిళ్లకు, పండుగలకు గోల్డ్ కొనేస్తూ ఉంటారు. దీంతో ఇండియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారం వినియోగదారులలో ఒకటిగా అవతరించింది. భారతీయ కుటుంబాలు సుమారు 24,000 టన్నుల బంగారాన్ని కలిగి ఉన్నట్లు అంచనా.ఇది ప్రజల బడ్జెట్‌లో కొంత మిగులును మిగిల్చే అవకాశం ఉంది. ఈ మిగులు బడ్జెట్ బంగారం కొనుగోలుకు దారితీసే అవకాశం ఉంది. బంగారం ధరలకు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఇందులో రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్–ఇజ్రాయెల్–పాలస్తీనా మధ్య మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు, భౌగోళిక రాజకీయాలు కొంత అస్తవ్యస్తంగా మారడం వల్ల.. ప్రపంచ దేశాల్లో భయం, అ ఇది ప్రపంచ కేంద్ర బ్యాంకుల మొత్తం బంగారం నిల్వల కంటే ఎక్కువ. అయితే ప్రస్తుతం ధరలు భారీగా పెరిగాయి?. రాబోయి దసరా, దీపావళి సమయంలో పసిడి కొనుగోళ్లు ఎలా ఉండబోతున్నాయనే విషయాన్ని నిపుణులు అంచనా వేశారు. భారతదేశంలో పండుగ సీజన్ మొదలైంది. బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరాయి. ప్రస్తుతం ఇండియన్ మార్కెట్లో ఒక గ్రామ్ 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 11,000 దాటింది. కాగా గత సంవత్సరం ఇదే సమయంలో.. బంగారం ధర రూ. 7,500 మాత్రమే!. దీన్ని బట్టి చూస్తే 12 నెలల్లో పసిడి ధర ఎంతలా పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. మనదేశంలో మొదటిసారి 10 గ్రాముల బంగారం ధరలు లక్ష రూపాయలు దాటేసింది. ధర ఎంత పెరిగినా.. పండుగ సీజన్లో బంగారానికి డిమాండ్ పెరిగే సంకేతం ఉందని 'వరల్డ్ గోల్డ్ కౌన్సిల్' వెల్లడించింది. సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీ సంస్కరణలు అమలులోకి రానున్నాయి. ఇది ప్రజల బడ్జెట్‌లో కొంత మిగులును మిగిల్చే అవకాశం ఉంది. ఈ మిగులు బడ్జెట్ బంగారం కొనుగోలుకు దారితీసే అవకాశం ఉంది. బంగారం ధరలకు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఇందులో రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్–ఇజ్రాయెల్–పాలస్తీనా మధ్య మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు, భౌగోళిక రాజకీయాలు కొంత అస్తవ్యస్తంగా మారడం వల్ల.. ప్రపంచ దేశాల్లో భయం, అనిశ్చితి ఏర్పడింది. దీంతో కేంద్ర బ్యాంకులు మరింత బంగారం కొనుగోలు చేయడం ఆరంభించాయి. ట్రంప్ సుంకాలు ప్రకటించిన తరువాత బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పెట్టుబడిదారులు బంగారంపై ఇన్వెస్ట్ చేయడం మొదలుపెట్టారు. దీంతో గోల్డ్ కొనుగోలుచేసేవారి సంఖ్య కూడా పెరిగింది. ఓ వైపు శ్రావణమాసం.. మరోవైపు వస్తున్న పండుగ సీజన్. ఇవన్నీ కూడా బంగారం ధరలను మరింత పెంచేసాయి.



# సినిమా..

# బిజీగా ప్రియాంక అరుళ్

టాలీవుడ్‌లో విడుదలకు సిద్ధంగా ఉన్న చిత్రం.. 'ఓజి'.పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాపై హైప్ రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. ప్రియాంక అరుళ్ మోహన్ ఎంట్రీతో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ఇప్పటికే ప్రియాంక పై విడుదలైన సాంగ్స్, కొన్ని విజువల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ మంచి బజ్ క్రియేట్ చేశాయి. తన గ్లామరస్ ప్రెజెన్స్‌తో పాటు, పవన్ కళ్యాణ్‌తో ఉన్న స్క్రీన్ కెమిస్ట్రీక్రి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఆమె ఇప్పుడు సినిమా ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ప్రియాంక తాజాగా ఓజి ప్రమోషన్స్ కోసం బయటికొచ్చి ప్రింట్ మీడియా, వెబ్ మీడియా లకు ఇంటర్వ్యూలు ఇస్తూ చిత్రంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. దీంతో ఈ చిత్రం ప్రమోషన్ల అసలైన జోరు మొదలైందని చెప్పవచ్చు. ఇకపై ప్రియాంకతో పాటు- మిగతా ప్రధాన నటీ-నటు-లు కూడా ఈ ప్రమోషన్లలో భాగం కానున్నట్లు- సమాచారం. ఇక ఈ సినిమా పాన్-ఇండియా లెవెల్‌లో తెరకెక్కుతున్న నేపథ్యంలో, ఇతర భాషల్లో కూడా ప్రమోషన్స్ ఎలా ఉంటాయన్నదే ఇప్పుడు ఫ్యాన్స్‌లో కుతూహలంగా మారింది. ముఖ్యంగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ఇందులో కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ఎంట్రీతో ఓజికి హిందీ లోను మంచి మార్కెట్ ఏర్పడింది. అందుకే హిందీలో ప్రత్యేక ప్రమోషన్లు ఎలాన్ చేస్తున్నారా? అన్న ప్రశ్న ఇప్పుడు అభిమానుల్లో చర్చనీయాం శంగా మారింది. ఇప్పుడిప్పుడే మొదలైన ప్రమోషన్లతో సినిమా హంగామా మరింత పెరిగేలా కనిపిస్తుంది. రాబోయే రోజుల్లో ఓజి టీ-మ్ నుంచి ఇంకా పెద్ద ప్రమోషనల్ ఈవెంట్స్, స్పెషల్ ఇంటర్వ్యూ లు, మ్యూజిక్ ఈవెంట్, ప్రీ-రిలీజ్ ఫంక్షన్ లాంటివి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ ప్రమోషన్ లు కలిపి సినిమా కోసం ప్రేక్షకుల అంచనాలను మరింత ఎత్తుకు తీసుకెళ్లడం ఖాయం.




## ప్రభాస్‌తో ప్రశాంత్‌వర్మ మూవీ



జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్న రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే మారుతి దర్శకత్వంలో హర్రర్ కామెడీగా రూపొందుతోన్న రాజాసాబ్ త్వరలో విడుదలకు సిద్ధమవుతుతండగా, సందీప్ రెడ్డి వంగా స్పిరిట్, ప్రశాంత్ నీల్ సలార్ పార్ట్ 2, హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడికల్ వార్ డ్రామా ఫౌజీ, నాగ అశ్విన్ కల్కి పార్ట్2 సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఇదిలా ఉంటే.. మరో ఆసక్తికరమైన అప్డేట్ వినిపిస్తోంది. హనుమాన్ సినిమాతో దేశ వ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ తో ప్రభాస్ కొత్త సినిమా త్వరలోనే ప్రారంభం కానుందని తెలుస్తోంది. కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న ప్రశాంత్ వర్మ ఈ ప్రాజెక్ట్‌కు సంబంధిం చిన ప్రీ విజువలైజేషన్ పనులను పూర్తి చేశాడని ఇండస్ట్రీలో చర్చ సాగుతోంది. ప్రతి సీన్, ప్రతి క్యారెక్టర్, ప్రతి షాట్ ముందే డిజైన్ చేయబడి ఉన్నట్లు-సమాచారం.దీంతో షూటింగ్ ప్రారంభమైన తర్వాత కూడా ఈ ప్రణాళిక ప్రకారం సమర్థంగా పని చేయగలరని అంటున్నారు.ఈ సినిమాకు ప్రస్తుతం 'బ్రహ్మ రాక్షస్'అనే వర్కింగ్ -టైటిల్ వినిపిస్తోంది. అయితే, -టైటిల్ మారే అవకాశాలు కూడా ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రస్తుతం ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న 'హను-మాన్' సీక్వెల్ 'జై హను-మాన్' పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి.

# మిరాయ్ దూకుడు.. వంద కోట్ల క్లబ్‌లోకి..!




యంగ్ హీరో తేజ సజ్జా నటించిన 'మిరాయ్' సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుత విజయాన్ని నమోదు చేస్తూ, 100 కోట్ల గ్రాస్ మార్కును దాటేసింది. విడుదలైన 5 రోజులలోపే ఈ రికార్డును అందుకోవడం చిత్ర పరిశ్రమను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఫాంటసీ, యాక్షన్, సూపర్ హీరో జానర్‌ల మేళవింపుతో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. విడుదలైన ప్రతి రోజు నుండి హౌస్‌ఫుల్ షోస్‌తో నడుస్తున్న ఈ చిత్రం 5 రోజుల్లో వంద కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించడం విశేషం. అమెరికా బాక్సాఫీస్ వద్ద %వి%2 మిలియన్ మార్క్‌ను క్రాస్ చేసింది. ఇండియాలో మంగళవారం ఒక్కరోజే లక్షకుపైగా టికెట్ల అమ్మకం జరిగింది. 'హనుమాన్' బ్లాక్‌బస్టర్ తర్వాత తేజ సజ్జా మరోసారి తన సత్తా చాటాడు. స్టార్ హీరోలు మాత్రమే సాధించగల స్థాయిలో వసూళ్లను సాధిస్తూ అదరగొడుతున్నాడు. కంటెంట్ సెలెక్షన్, కమిట్‌మెంట్‌కి తగిన ప్రతిఫలం అందుకుంటున్నాడు. మిరాయ్ విజయానికి మూల కారణాలుగా దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని అందించిన విజువల్ ట్రీట్, నిర్మాత టి.జి. విశ్వ ప్రసాద్ భారీ నిర్మాణ విలువలు, తేజ సజ్జా డెడికేషన్, అదిరిపోయే పెర్ఫార్మెన్స్, మనోజ్ మంచు విలన్ పాత్రలో పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ ముఖ్య కారణాలుగా చెప్పవచ్చు. తేజ-మనోజ్ మధ్య యాక్షన్ సీన్‌లు సినిమాకు అదనపు బలాన్ని చేకూర్చాయి. ఈ కాంబినేషన్ యువతను విశేషంగా ఆకట్టుకుంటోంది. మిరాయ్‌లోని ఫాంటసీ ఎలిమెంట్స్, విజువల్స్ పాన్ ఇండియా ప్రేక్షకులకు కనుల విందుగా మారాయి. సాధారణంగా 100 కోట్లు సాధించడం స్టార్ హీరోలకు మాత్రమే సాధ్యమని భావించే కాలంలో, తేజ సజ్జా లాంటి యువ హీరో ఈ రికార్డు నెలకొల్పడం ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇది తెలుగు సినిమాకే గర్వకారణమని వారు చెబుతున్నారు. ఇప్పటికే 100 కోట్ల క్లబ్‌లో చేరిన 'మిరాయ్', రాబోయే రోజుల్లో 200 కోట్ల వసూళ్ల దిశగా దూసుకెళ్లే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ సినిమా విజయంతో తేజ సజ్జా తనకంటూ ప్రత్యేకమైన సూపర్ హీరో ఇమేజ్‌ను పాన్ ఇండియా స్థాయిలో ఏర్పర్చుకున్నాడు. మొత్తంగా, 'మిరాయ్' విజయం తెలుగు సినిమా స్థాయిని మరింత పెంచింది అని చెప్పవచ్చు. అంతేకాకుండా తేజ సజ్జా నేమ్ ఇప్పుడు కంటెంట్ విత్ కమర్షియల్ సక్సెస్‌కి మారుపేరుగా మారుతోంది.




# నామినేషన్ రచ్చ..



బిగ్ బాస్ సీజన్ 9లో రెండో వారం నామినేషన్ ప్రక్రియలో భాగంగా బిగ్ బాస్ హౌజ్ హీటెక్కింది. నామినేషన్స్ కొన్ని సందర్భాల్లో ఫన్నీగా, మరికొన్ని సందర్భాల్లో ఆవేశంగా సాగింది. అయితే కంటెస్టెంట్లు ఎక్కువమంది నామినేషన్ కారణాలు రెడ్ ఫ్లవర్ ,ఎగ్ గొడవ గురించే చెప్పడం విశేషం. హరీష్‌ని రెడ్ ఫ్లవర్ విషయంలో, భరణిని ఎగ్ గొడవ కారణంగా పలువురు నామినేట్ చేశారు.మంగళవారం ఎపిసోడ్ (9వ రోజు)లో రాము రాథోడ్.. కళ్యాణ్ యాటిట్యూడ్ నచ్చలేదని నామినేట్ చేశాడు. దీనిపై కళ్యాణ్ ట్రోల్ అవుతావంటూ కౌంటర్ ఇవ్వడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. రెండో నామినేషన్‌గా హరీష్‌ని ఎంచుకున్నాడు.ప్రియా మాత్రం ఫ్లోరాని షాంపూ ఇష్యూ పై, భరణిని మళ్లీ ఎగ్ గొడవ కారణంగా నామినేట్ చేసింది. ఇక రీతూ చౌదరీ తన మొదటి నామినేషన్‌గా హరీష్‌ని ఎంచుకుంది. మిస్టేక్స్ ఒప్పుకొని గివప్ ఇస్తున్నావు, అలాంటి వ్యక్తి హౌస్‌లో ఉండాల్సిన అవసరం లేదు అని చెప్పింది. దీనిపై హరీష్ కౌంటర్ ఇస్తూ, నువ్వే ఏడుస్తూ సింపతీ గేమ్ ఆడుతున్నావు అంటూ ఘాటుగా సమాధానం ఇచ్చాడు. వీరి మధ్య ఘర్షణ తారా స్థాయికి చేరింది. రెండో నామినేషన్‌గా రీతూ ఫ్లోరాని బట్టలు ముట్టుకోవడం, ఫ్రీ బర్డ్ యాటిట్యూడ్ కారణంగా నామినేట్ చేసింది.సుమన్ శెట్టి తన నామినేషన్స్‌లో ప్రియాని దొంగతనం అంశం పై, మనీష్‌ని హౌస్‌లోకి అనుమతించలేదనే కారణంతో ఎంచుకున్నాడు. పవన్ కళ్యాణ్ ఫ్లోరాని థంమ్స్ అప్ ఇష్యూ పై, భరణిని ఎగ్ గొడవ పై నామినేట్ చేశాడు. ఇమ్మాన్యుయెల్ మనీష్‌ని కెప్టెన్సీ టాస్క్‌లో తన ఓటమికి కారణమయ్యావు అని, హరీష్ ని బాడీ షేమింగ్, రెడ్ ఫ్లవర్ ఇష్యూ కారణంగా నామినేట్ చేశాడు. ఇక్కడ కూడా ఘర్షణలు చోటు చేసుకున్నాయి. భరణి ప్రియా, పవన్‌లను నామినేట్ చేస్తూ, ఫుడ్, కుక్కింగ్ విషయంలో ఇబ్బందులు కలిగించారు అన్నాడు. కళ్యాణ్ తన నామినేషన్స్‌గా భరణి, హరీష్‌లను ఎంచుకున్నాడు. ఫ్లోరా. తనూజ, పవన్‌లను సింపుల్ కారణాలతో నామినేట్ చేసింది.హరీష్ మాత్రం భరణి, ఇమ్మాన్యుయెల్‌లను నామినేట్ చేస్తూ,.. గుడ్డు విషయంలో నాటకం ఆడావు అని ఆరోపించాడు. దీంతో భరణి ఫైర్ అయ్యాడు. శ్రీజ మాత్రం హరీష్, భరణిలను నామినేట్ చేస్తూ, నీకు హౌస్‌లో ఉండాల్సిన అవసరం లేదు, వెళ్లిపో అంటూ వార్నింగ్ ఇచ్చింది. దీనిపై హరీష్ కూడా డోర్ ఓపెన్ చేస్తాను, దమ్ముంటే బయటికి పంపించండి అంటూ రచ్చ చేశాడు. నామినేషన్స్ ముగిసే సరికి భరణి, హరీష్, పవన్ కళ్యాణ్, ప్రియా, ఫ్లోరా సైనీ, మనీష్‌లతో పాటు సుమన్ శెట్టి కూడా నామినేట్ అయ్యాడు. అయితే కెప్టెన్ సంజనాకు ప్రత్యేక అధికారం ఇచ్చిన బిగ్ బాస్, ఒకరిని నేరుగా నామినేట్ చేసే అవకాశం కల్పించగా ఆమె సుమన్ శెట్టినే నామినేట్ చేసింది. దీంతో సుమన్ శెట్టి ఫన్నీగా రచ్చ చేసి ఎపిసోడ్‌ను హైలైట్ చేశాడు. మొత్తంగా రెండో వారం నామినేట్ అయినవారు భరణి, హరీష్, పవన్ కళ్యాణ్, ప్రియా, ఫ్లోరా సైనీ, మనీష్, సుమన్ శెట్టి

# సమంతతో 200 కోట్ల ఎక్స్‌పెరిమెంట్..?



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్యనే తన 15 ఏళ్ల సినీ వసంతాలను పూర్తి చేసుకుంది. ఇన్నేళ్ల జర్నీలో సమంత ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ఇలా వచ్చి అలా కనుమరుగయ్యే హీరోయిన్స్ ఉన్న ఈ టైం లో ఏమాయ చేసావే సినిమాతో పరిచయమై తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకుంది అమ్మడు. కెరీర్ లో స్టార్ క్రేజ్ ని త్వరగానే అందుకుంది సమంత. తొలి సినిమా హిట్ ఆ తర్వాత రాజమౌళి దృష్టిలో పడి ఈగ ఛాన్స్ రావడం. అది కూడా సూపర్ హిట్ అవ్వడం మహేష్, ఎన్ టీ ఆర్ ఇలా స్టార్స్ తో నటించడంతో అమ్మడి రేంజ్ మరింత పెరిగింది. కెరీర్ లో కొంత బ్యాడ్ టైం.. తెలుగులో స్టార్ అయిన సమంత అటు తమిళ్ లో కూడా అదే రేంజ్ ఫాం కొనసాగించింది. అక్కడ కూడా స్టార్స్ తో కలిసి జత కట్టి సత్తా చాటింది సమంత. ఐతే ప్రతి హీరోయిన్ కి కెరీర్ లో కొంత బ్యాడ్ టైం నడుస్తుంది. ఆ టైం ని కూడా చాలా సమర్ధవంతంగా ఫేస్ చేసింది సమంత. ఇక పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్ లో ఇబ్బందులు ఆమెను మరింత వెనక్కి నెట్టాయి. మయోసైటిస్ వల్ల సమంత దాదాపు రెండేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉంది. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి సినిమా చేసిన సమంత ఆ తర్వాత మరో సినిమాకు సైన్ చేయలేదు. ఐతే ఆఫ్టర్ లాంగ్ టైం సమంత శుభం సినిమాలో క్యామియో రోల్ చేసింది. ఐతే అది కూడా తన సొంత ప్రొడక్షన్ లో సినిమా కాబట్టే ఆ మూవీలో నటించింది. సమంత ఎప్పుడు వెనకపడ్డా కూడా దానికి డబుల్ ఫోర్స్ తో మళ్లీ ముందుకొస్తుంది. సమంత లీడ్ రోల్ లో రక్త్‌బ్రహ్మాండ్.. ఈమధ్యనే సిటాడెల్ సీరీస్ తో బాలీవుడ్ ఆడియన్స్ ని అలరించిన సమంత. నెక్స్ట్ రాజ్ అండ్ డీకే చేస్తున్న 200 కోట్ల ప్రాజెక్ట్ లో నటిస్తుందని తెలుస్తుంది. రాజ్ అండ్ డీకే తో సమంత కాంబినేషన్ లో ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ సీరీస్ లు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆ దర్శక ద్వయం నెక్స్ట్ రక్త్‌బ్రహ్మాండ్ అంటూ ఒక సీరీస్ ని చేస్తున్నారు. నెట్ ఫ్లిక్స్ నిర్మిస్తున్న ఈ వెబ్ సీరీస్ 200 కోట్ల బడ్జెట్ తో భారీగా ఉండబోతుందట. ఇందులో సమంత లీడ్ రోల్ లో నటిస్తుంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215